# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 11, డిసెంబర్ 2024 16 పేజీలు




2వ పేజీలో...

భద్రాద్రి రామయ్య భక్తులకు..

## శుభవార్త

### నేటి నుంచి ఆన్‌లైన్‌లో ఉత్తరద్వార దర్శనం టిక్కెట్లు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన ప్రారంభం కానున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా జనవరి 10,2025న జరిగే శ్రీస్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కొరకు







# లింగయ్యారు!

- ప్రభుత్వంపై రూ.7కోట్ల అదనపు భారం
- రూ.153.5కోట్ల టెండర్లలో చక్రం తిప్పిన ఉన్నతాధికారి
- ఆన్‌లైన్ టెండర్లలోనూ పచ్చి మోసం

**గుత్తేదారుకు కాంట్రాక్టు లభించేలా గుట్టు చప్పడు కాకుండా కథ**

మార్కెట్ యార్డు ఆన్‌లైన్ టెండర్లలోనూ అక్రమాలకు తెరలేపి ప్రభుత్వంపై రూ.7కోట్ల అదనపు భారాన్ని మోపారు. రూ.153.5కోట్ల ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆన్ లైన్ టెండర్లలో ఆ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి చక్రం తిప్పి తనకు అనుకూలమైన గుత్తేదారుకు కాంట్రాక్టు లభించేలా గుట్టు చప్పడు కాకుండా కథ నడిపించారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లోని మార్కెటింగ్‌శాఖ కార్యాలయం లోని సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఆన్‌లైన్ కాంట్రా క్టు వేలంలో సూత్రదారి పాత్రదారి ఆశాఖలో కీలకపాత్ర నిర్వహిస్తున్న ఓ ఇంజనీరే కావడం గమనార్హం. పారదర్శ కంగా పనులను కాంట్రాక్టర్లకు అప్ప గించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. దీని ద్వారా ఆన్‌లైన్‌లో ఏ ప్రాంతంలో ఉన్న కాంట్రాక్టరు అయిన రేట్లను కాంట్రాక్టు కోడ్ చేసుకునే అవకాశం ఉంది. ఈ వేలంలో పాల్గొనడానికి కాంట్రాక్టర్లు అధిక మొత్తంలో ముందుకు వచ్చినప్పటికి మార్కెటింగ్ శాఖలోని ఉన్నతా ధికారే చక్రం తిప్పడంతో తోటి కాంట్రాక్టర్లు ఎవరూ వేలంలో పాల్గొనలేదు. కేవలం ఇరువురు కాంట్రాక్టర్లు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. ఇందులో ఒక కాంట్రాక్టర్ 4.6శాతం అధిక రేటును కోడ్ చేయగా మరో కాంట్రాక్టరు నిబంధనలు పాటించ కుండా టెండరు వేశారు. దీంతో ఒక పథకం ప్రకారం జరిగిన ఒప్పందంలో నిబంధనలు పాటించని కాంట్రాక్టర్‌ను తిరస్కరించి 4.6శాతం అధిక రేటును కోడ్ చేసిన కాంట్రాక్టర్‌కే పనులు దక్కేలా చేశారు. దీంతో ప్రభుత్వంపై అదనపుభారం పడనుంది.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

మొదట తనకున్న చతరుతతో మార్కెట్ యార్డ్ డిపిఆర్ తయారు చేసే సమయంలో అధిక రేటుతో రూపొందించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు టెండర్లలో టెండరు ప్రక్రియలో అధికంగా రేటును నిర్ణయించిన కాంట్రాక్టర్‌కే పనులు లభించేలా చేయడంతో ప్రభుత్వంపై పరోక్షంగా కోట్లాది రూపాయల అధిక భారం పడనుంది.

రాష్ట్రంలోని పురాతన ప్రధాన మార్కెట్లలో ఒకటైనా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు అధునాతన సోబగులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెటింగ్‌శాఖ మంత్రి నియోజకవర్గమైన జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఈ మార్కెట్ ఉండటం తెలంగాణలోనే అతిపెద్ద మార్కెట్లలో 2వ మార్కెట్‌గా ఉండటంతో మంత్రి ఈ మార్కెట్‌యార్డ్‌ను అభివృద్ది చేయాలని ముందుకు వచ్చారు. టెండర్లలో పారదర్శకంగా వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అయినప్పటికి కొందరు అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కవడం గమనార్హం.

2 లో..







### వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లకు..

# సిద్ధంకండి

**వైకుంఠ ఏకాదశి మహోత్సవం సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

- -ముక్కోటి ఉత్సవాలలో భద్రాద్రి పర్యాటక కేంద్రం విశిష్టత ఉట్టిపడాలి
- -భద్రాద్రి ఉత్సవాలకు ధీటుగా పర్ణశాల ముక్కోటి ఉత్సవాలు నిర్వహించాలి
- -గోదావరిలో ప్రమాదాలను సూచించే బారికేడ్లను ఏర్పాటు చేయాలి
- -హోటళ్ళలోని ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి
- -లాడ్జీలు, హోటళ్ళలోని ఆహారం రేట్లను అదుపులో ఉంచాలి
- -పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించారు.
- -గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా స్టాల్స్‌ను ఏర్పాటు చేయండి

భద్రాచలం, ప్రభాతవార్త : ముక్కోటి మహోత్స వాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం

2వ పేజీలో...

# పిఎఫ్ పేరుతో... లక్షల స్వాహా!



16వ పేజీలో...

- వెట్టిచాకిరి కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్ !
- ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు...

సత్తుపల్లి ప్రభాతవార్త : అభం శుభం తెలియని అమాయక పేదలను వెట్టి చాకిరి చేయించుకుని వారి పేరుతో వచ్చిన డబ్బులు ప్రావిడెంట్ ( పిఎఫ్) పేరుతో కడుతున్నానని మాయ మాటలు చెప్పి శానిటేషన్ కార్మికులు పొట్టగొట్టి లక్షలాది రూపాయలు నిధులు కాంట్రాక్టర్ స్వాహా చేశారని కార్మికు లు ఆరోపిస్తున్నారు.

# రక్షణతోనే అధికోత్పత్తి సాధ్యం

- మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో జీఎం(ఎక్స్‌ప్లోజీవ్) డి.బైద్య





16వ పేజీలో...

# భద్రాద్రి రామయ్య భక్తులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి..)

నేటి నుంచి ఆన్‌లైన్‌లోని టిక్కెట్లను ముందస్తుగానే పొందు పరిచినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టిక్కెట్లను సెక్టార్లుగా విభజించి రూ.2వేలు, రూ.1000, రూ.500లు, రూ.250లుగా కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఉత్తద్వార దర్శనంకు హాజరు కాలేని భక్తులకు పరోక్ష సేవలను సైతం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గాను రూ.2వేలు, రూ.1000లు టిక్కెట్లను కేటాయించడం జరిగిందని తెలియజేశారు. కావున భక్తులకు **హెచ్‌టీటీపీఎస్: భద్రాద్రిటెంపుల్.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్** ద్వారా బుధవారం ఉదయం 11 గంటల నుంచి బుకింగ్ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆన్‌లైన్ నందు టిక్కెట్లు బుక్ చేసుకున్న భక్తులకు డిశంబర్ 25,2024 నుంచి జనవరి 10,2025న తెల్లవారుజామున ఉదయం 5 గంటల వరకు దేవస్థాన తానీషా కళ్యాణ మండపం కార్యాలయం నందు (సీఆర్‌వో) ఒరిజినల్ టిక్కెట్లను పొందవచ్చునని తెలియజేశారు.

# రింగయ్యారు...!

(మొదటి పేజీ తరువాయి..)

1954లో జిల్లా కేంద్రమైన ఖమ్మంలో 17.28 ఎకరాల్లో వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభించారు. తెలంగాణలోనే ఇది మంచి లావాదేవిలకు పేరుండ్కిక మారింది. ఏటేటా పంట ఉత్పత్తుల ఏటా పెరుగుతున్న అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు విస్తరించలేదు. భవనాలు శిథిలమైపోగా మార్కెట్ యార్డులోని షెడ్లు ఆనవాళ్లు కోల్పోయాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో వర్షం కురిస్తే పంటతడిచి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఖమ్మంతో పాటు పొరుగున్న ఉన్న మహబూబాబాద్,నల్గొండ, సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాల నుంచి రైతులు పంట ఉత్పత్తులను విక్రయించేందుకు భారీ ఎత్తున తరలి వస్తున్నారు. వీపరీతమైన రద్దీతో పాటు సమాచార వ్యవస్థ సరిగా లేక ట్రేడింగ్‌లో కొందరు వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతు న్నారు. ఈ సమస్యలు పరిష్కారానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుంకట్టి సీఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 153.5కోట్లను మార్కెట్‌యార్డు అభివృద్ధి కోసం ఆమోదం తెలిపింది. త్వరలో జరగబోయే పనుల కోసం ఈ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. నవీనకరణతో ఏడు కొత్త షెడ్డు నిర్మిస్తారు. ప్రస్తుతం ఉన్న 1.2లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న షెడ్లు 3.5లక్షల చదరపు అడుగులకు చేరుతాయి. సౌరశక్తితో నడిచే భారీ షెడ్ల గిడ్డంగుల నిర్మాణంతో కేవలం 72వేల బస్తాలుగా ఉన్న నిల్వ సామర్థ్యం కేవలం 2.5లక్షల బస్తాలకు పెరుగుతుంది. వాహనాల రాకపోకలకు విడివిడిగా రహదారులు ఏర్పాటు చేయడం వాటిపై ఆటోమెటిక్ సెన్సార్ సాంకేతికతను ఏర్పాటు చేస్తారు. యార్డులో డిజిటల్ తెరలు, డిజట్ యంత్రాలు ఉంటాయి. పంట ఉత్పత్తుల నాణ్యత నిర్ధారణకు అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తారు. రైతులకు విశాలమైన విశ్రాంతి భవనం, వాష్‌రూమ్‌లు నిర్మించటంతోపాటు మహిళల కోసం ప్రత్యేకమైన మందిరం ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇందుకోసమే రూ.153.5కోట్లతో టెండర్‌ప్రక్రియను నిర్వహించారు. మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి మార్కెట్‌యార్డు అధునాతనకు కృషి చేస్తున్నారు. ఈ తరుణంలో జరిగిన మార్కెట్ యార్డు టెండర్లలో ఒకరిద్దరు అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఆన్‌లైన్ టెండర్లలో సైతం అక్రమాలకు తెరలేపడం పట్ల సర్వత్ర చర్చ జరుగుతోంది.

### ఇద్దరే కాంట్రాకర్లు వేలంలో పాల్గొన్నారు - ఎస్‌ఈ లక్ష్మణ్‌గౌడ్

ఖమ్మం మార్కెట్‌యార్డుకు నిర్వహించిన ఆన్‌లైన్ టెండర్లలో ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమే టెండర్ వేశారని మార్కెటింగ్ శాఖ ఎస్‌ఈ లక్ష్మణ్‌గౌడ్ పేర్కొన్నారు. అందులో ఒక కాంట్రాక్టర్ సరైన పత్రాలు చూపకపోవడంతో అతను తిరస్కరణకు గురయ్యారని వివరించారు. మరో కాంట్రాక్టర్ 4.6శాతం అధిక ధరలకు కోడ్ చేశారని వివరించారు. శాఖ పరంగా అన్ని విషయాలను పరిశీలించిన తదుపరి కాంట్రాక్టును ఆమోదించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లకు సిద్ధంకండి

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్డీవో కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు.ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్‌ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు.తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో పర్యాటకరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం, దుమ్ముగూడెంలో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో వీలీనం

## ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన పండితాపురం బ్యాంకు అధికారులు

**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఒక రాష్ట్రం ఒక గ్రామీణ బ్యాంక్‌లో భాగంగా జనవరి 1, 2025 నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో వీలీనం అయ్యి రాష్ట్రమంతటా ఒకటే గ్రామీణ బ్యాంక్‌గా సేవలు అందించనున్నారు.వీలీన ప్రక్రియలో భాగంగా ఈ నెల 28వ,తేదీ నుండి 31వ తేదీ వరకు బ్యాంక్ కార్యకలాపాలు, ఆన్‌లైన్ సేవలు (యుపీఐ, మొబైల్ బ్యాంకింగ్) ఇంటర్నేట్ బ్యాంకింగ్) పని చేయవని కామేపల్లి మండలం పండితాపురం బ్యాంక్ మేనేజర్ పి.శ్రీనివాస్, సీబీఆర్ఎం మీటింగ్‌లో మంగళవారం తెలిపారు.జనవరి 1 నుండి యధావిధిగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అందుకు సంబంధించిన పోస్టర్‌లను సెర్ప్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్‌లు ప్రకాష్ నవీన్, క్యాషియర్ ఉపేంద్రమ్మ,రామ నాగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 13న కామేపల్లిలో అయ్యప్ప పడిపూజ, మహా అన్నదానం

## మొండ్రు పుల్లయ్య గురుస్వామి

**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**



కామేపల్లి సాయిబాబా మందిరంలో ఈ నెల 13న ఉదయం 11గంటలకు అయ్యప్ప పడిపూజ, మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వామి మంగళవారం తెలిపారు.అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం, గోపాలపురం, హరిచంద్రాపురం పీఠం స్వాములు ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొండ్రు పుల్లయ్య గురుస్వామి 32 పడి సందర్భంగా పడిపూజ, మహాఅన్నదానం నిర్వహిస్తున్నట్లు పీఠం స్వాములు తెలిపారు. అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన నేత రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి పాల్గొంటారని పుల్లయ్య గురుస్వామి తెలిపారు.అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మానుకొండ రాధాకిషోర్‌ను కలిసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు

**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**



ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్‌ను కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులు దొడ్డ వేణు

మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేణును మానుకొండ అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, బడే బాబు, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు వీరబాబు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలలో విజేతలుగా నిలిచిన పొన్నెకల్లు ఉన్నత పాఠశాల బాలికలు

## బహుమతులు ప్రధానం చేసిన ఎంపీడీవో రవీందర్, తహాశీల్దార్ సుధాకర్


**కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు.మండల

పరిధిలోని పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచారు.దీంతో వారికి ఎంపీడీవో జి.రవీందర్, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీఓ పి.ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ టి.నరేందర్,గింజల నరసింహారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.బాలికలు విద్య రంగంతో పాటు క్రీడారంగంలో రాణించాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రమణ, విద్యార్థినీలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలతో రైతులకు తీవ్ర నష్టం

**ఎకరానికి రూ. లక్ష పరిహారం చెల్లించాలి:**
*బోనకల్. ప్రభాతవార్త,,*

కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. ఒక లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు విత్తనాల కంపెనీని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో కల్తీ విత్తనాలతో దెబ్బతిన్న మిర్చి పంటను మాదినేని రమేష్, బొంతు రాంబాబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి తుళ్లూరు రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు బాధిత రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. దెబ్బతిన్న పాపినేని వెంకట్రావు, సాదినేని ప్రసాద్, మిర్చి పంటలను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ బొంతు రాంబాబు లకు బాధిత రైతులు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ 1 హైబ్రిడ్ రకం పీ హెచ్ సి సీడ్స్ చెందిన స్వాతి రకం విత్తనాలను తూటికుంట్ల గ్రామానికి చెందిన పాపినేని వెంకట్రావు రెండు ఎకరాల్లో, కంచర జయరాజు ఎకరంన్నరలో, సాదినేని ప్రసాద్ ఎకరంన్నరలో పీ హెచ్ సి సీడ్స్ స్వాతి రకం విత్తనాలను సాగు చేశారని తెలిపారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన పాపినేని చిట్టిబాబు అనే రైతు 5 ఎకరాలలో ఖమ్మంలోనే గాంధీ చౌక్ లో గల రామ్ సాయి ఆగ్రోస్ షాపు నుంచి ఈ విత్తనాలను కొనగోలు చేసి నారు పోశారని తెలిపారు. పాపినేని చిట్టిబాబు నుంచి



పాపినేని వెంకట్రావు, పాపినేని ప్రసాద్, కంచర జయరాజు నారు తీసుకువచ్చి సాగు చేశారని తెలిపారు. రెండు నెలలు అవుతున్న ఎదుగుదల లేదని, పైగా ఒక్కొక్క చెట్టుకి నాలుగైదు రకాల కాయలు కాస్తున్నాయని తెలిపారు. కొన్ని చెట్లకు లావుగా కొన్ని చెట్లకు సన్నగా కాయల కాస్తున్నట్లు తెలిపారు. పంట దిగుబడి వచ్చే సమయంలో ఒకే చెట్టుకి నాలుగైదు రకాలు కాయల కాయడంతో రైతులు లబోదిబోమంటూ తమకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై కంపెనీ వారికి ఫిర్యాదు చేస్తే ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రైతులు అడిగినదానికి కంపెనీవారు స్పష్టమైన సమాధానం చెప్పకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే హార్టికల్చరల్ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రైతుకి ఒక్కొక్క ఎకరానికి కంపెనీ నుంచి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఒక్కొక్క ఎకరానికి రైతు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని, అదేవిధంగా ఎకరానికి కౌ లు రూ. 40 వేలు చొప్పున ముందుగానే చెల్లించారని తెలిపారు. ఒక్కొక్క ఎకరానికి రైతు పెట్టుబడి, కౌలు కలిపి రూ 1.50 లక్షలు ఖర్చు వచ్చిందన్నారు. చివరికి పంట చేతికి వచ్చే సమయంలో కల్తీ విత్తనాల లోపంతో ఒకే చెట్టుకి నాలుగైదు రకాలు విత్తనాలు పడటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. మధిర హార్టికల్చర్ అధికారులతో ఫోన్లో మాట్లాడామని బుధవారం వచ్చి అధికారులు దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలిస్తామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాపినేని వెంకట్రావు కంచర జయరాజు, సాదినేని ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గుమ్మా ముత్తా రావు, రైతులు సాదినేని పెద్ద వెంకటేశ్వరరావు, గుమ్మ శ్రీను, పాపినేని అప్పారావు పాపినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.రెండు ఎకరాలకు రూ 3.40 లక్షల పెట్టుబడి పెట్టా: పాపినేని వెంకట్రావు, రైతు. రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని పీ హెచ్ సి సీడ్స్ రకం విత్తనాలను సాగు చేశాను. రెండు ఎకరాలకు గాను ఎకరానికి పెట్టుబడి లక్ష చొప్పున రెండు ఎకరాలకు రూ 3.40 లక్షలు పెట్టుబడి పెట్టాను. ఒక్కొక్క ఎకరానికి కౌలు రూ. 70 వేల చొప్పున రెండు ఎకరాలకు గాను రూ 1.40 లక్షలు కౌలు చెల్లించాను. మొత్తం రెండు ఎకరాలకు గాను 3.40 లక్షలు ఖర్చు వచ్చింది. ఒకే చెట్టుకి నాలుగు ఐదు రకాలు కాయలు కాశాయి. ఈ విషయంపై నారు తీసుకువచ్చిన రైతు వద్దకు వెళ్లి విషయం చెప్పగా తనకు ఏమీ తెలియదని, తాను కూడా ఖమ్మంలోనే రామ్ సాయి ఆగ్రోస్ షాపు నుంచి విత్తనాలు కొనుగోలు చేసి నారు పోసాని తెలిపినట్లు తెలిపాడు. కంపెనీ వాళ్లకు విషయం చెప్తే పట్టించుకోవటం లేదు.

# అధికారి తప్పించుకునేనా...?బిగుసుకుంటున్న ఉచ్చు...

**సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి**
*కల్లూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

చేసిన అవినీతి అక్రమాలపై కాసులకు కక్కుర్తి పడిన అధికారి తప్పించుకునేనా అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సొసైటీలో జరిగిన పలు విషయాలపై అధికారులు ఇచ్చిన ఆధారాలతో అధికారులకు గుబులు పుట్టిస్తున్న పరిస్థితులు అధికారుల మెడకు ఉచ్చు బిగుసుకునేలా మారడంతో చర్చనీయాంశంగా మారింది. 51 ఎంక్వైయిరీని తప్పించుకోవాలని తొక్కని గడప లేదన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. తప్పు చేయనప్పుడు 51 ఎంక్వైయిరీ అంటే ఎందుకంత భయం అనే సందేహాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని పలు విషయాలపై 51 ఎంక్వైయిరీ చేపడితే ఎట్టి పరిస్థితుల్లో ఎవరూ కూడా తప్పించుకునే పరిస్థితి లేదని నిజాలు బయటపడితే ఉచ్చు బిగుంచుకోవడం ఖాయం అని ఏ విధంగానైనా బెదిరించి కాసులతో సమన్వయం చేసుకునే పనిలో పడ్డారు అక్రమార్కులు. కల్లూరు సొసైటీ నందు జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని 18 డిసెంబర్ 2023 ఫిర్యాదు చేయగా విచారణలో భాగంగా తప్పుడు నివేదిక సమర్పించిన అధికారులపై పటిష్టమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటి హైదరాబాద్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సొసైటీలో జరిగిన పలు అవినీతి అక్రమాల అవకతవకలపై విచారణ తప్పుడు నివేదికలపై చర్యలు చేపట్టాలని, వెంటనే 51 ఎంక్వైయిరీ వేయాలని, 22 నవంబర్ 2024న రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటి హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ా



కె. సందీప్‌కుమార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ 5 ఫిబ్రవరి 2024 సంఘం నందు విచారణ చేపట్టారని తెలిపారు. ౹ ఫిబ్రవరి 2020 ఎన్నికలలో ఎన్నికై చైర్మన్‌గా ఉన్న బోబోలు లక్ష్మణరావు అక్రమ మార్గంలో గెలిచారని, ఆయన గెలిచిన 5వ వార్డు నందు ఓటరు జాబితాలో అనేక మందిని కమ్యూనిటీ ఓపెన్ క్యాటగిరిగా వచ్చేలాగా చేంజ్ చేశారనే ఆ లీస్టు నందు ఎవరెవరు కులాలు తారుమారు చేశారని, స్వయానా నా తండ్రినే ఓపెన్ కేటగిరి వ్యక్తిగా అందులో చూపించారని, కానీ మేము బీసీ వర్గానికి చెందిన వారమని తెలిపారు. ఓటర్ లీస్ట్ నందు కులములలో మార్పులపై సాక్షాధారాలు ఉన్నప్పటికీ విచారించకుండానే అభియోగం ముగించారని అన్నారు. చైర్మన్ అక్రమాలలో ఆయన చెప్పినవి మాత్రం విని ఆయనకు ఎదురు చెప్పకుండా ఉండి సంఘ సీఈఓగా పనిచేసేలా స్టాఫ్ అసిస్టెంట్‌గా ఉన్న పి. పుల్లారావు అనే వ్యక్తిని కాకుండా సబ్ స్టాఫ్‌గా ఉన్న బీరవెల్లి శ్రీనివాసరావు అనే వ్యక్తికి సంఘం సీఈఓగా బాధ్యతలు అప్పగించారు. సంఘ సీఈఓగా స్టాఫ్ అసిస్టెంట్‌ను కాదని సబ్‌స్టాఫ్‌కు ఏ విధంగా బాధ్యతలు అప్పగించారు అనే అభియోగంపై బీరవెల్లి లిఖితపూర్వకంగా సాక్షములో అతను 2006లో సంఘం నందు క్లర్క్‌గా మాత్రమే జాయిన్ అయ్యానని సబ్‌స్టాఫ్‌గా పనిచేయలేదని చెప్పారు. సంఘం నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన వ్యక్తి ఫిర్యాదులో భాగంగా 5 నవంబర్ 2024 చేపట్టిన విచారణలో పత్రికా ముఖంగా వారికి ఇచ్చిన వివరణలో తాను 2009లో సబ్ స్టాఫ్ నుండి స్టాఫ్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందినానని తెలిపియున్నారు. ఈ విషయమై తగిన సాక్షాధారముతో ఉన్నతాధికారికి అందించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుపై విచారణ అధికారి 2021 వరకు సీఈఓగా ఉన్న వ్యక్తి యొక్క వాంగ్మూలము తీసుకోకుండా, సంఘం నందు విధుల్లో చేరినప్పుడు పాలకవర్గం వారు చేసిన తీర్మానం, దాని ఆధారంగా జిల్లా సహకార అధికారి ఇచ్చిన ఉత్తర్వులు ఏమీ చూడకుండానే ప్రతి ఆర్థిక సంవత్సరం అనంతరం చేసే సంఘం యొక్కఆడిట్ రిపోర్ట్ నందు పొందుపరిచే ఉద్యోగస్తులకు వివరములు, ప్రతి మడు నెలలో బ్యాంక్ వారు చేసిప ఆడిట్ రిపోర్ట్స్ ఏవి కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఇన్ని సాక్షాధారాలు ఉన్నప్పటికినీ తూ తూ మంత్రంగా ఈ అభియోగంపై సరైన సాక్షాధారములు లేవని, విచారణ ముగించడంపై పలు అనుమానాల నేపథ్యంపై ఫిర్యాదు చేశానని, సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో చూపని సబ్ స్టాఫ్ వేకంట్ 2022-23లో చూపించడంలో గల ఆంతర్యం ఏమిటి. ఇందులో ఉన్న ఇంకొక విషయం ఏమిటంటే 2019-20 ఆర్థిక సంవత్సరంలో సంఘం యొక్క ఆటిట్ చేసింది సాక్షాత్తు ఈ ఎంక్వయిరీ ఆఫసర్ అని లిఖిపూర్వకంగా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.2019-20 లో చేసిన ప్యాడీ వ్యాపారంలోవచ్చిన కమీషన్ ఆ రోజు విధులు నిర్వహించిన వారికి కాకుండా, ఆ సమయంలో సంఘం నందు పనిచేయని వెంకటేష్ ఇచ్చినట్లుగా చూపించారు. అసలు తప్పుడు నివేదిక ఇవ్వడానికి ఆయనను ప్రలోబపెట్టిన వ్యక్తులు ఎవరనేది గుర్తించి వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.ఇవన్నీ బట్టబయలు కావాలంటే సంఘంపై 51 ఎంక్వైయిరీ జరిపించాలనికోరినట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి
*ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:*



మానవ హక్కులు రోజును పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ఇల్లందు మండల పరిధిలోని బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఇల్లందు ప్రిన్సిపాల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు ఉచిత నిర్బంధ విద్య చట్టం అమల్లో ఉందని మైనర్లు అయినా విద్యార్థిని ,విద్యార్థులను పనిలో పెట్టుకోకూడదని పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా శిక్ష అర్హులవుతారని అన్నారు. భారత పౌరులకు భారత రాజ్యాంగం మాట్లాడే స్వేచ్ఛ, మత స్వేచ్ఛ ,పని స్వేచ్ఛ ,రాజ్యాంగ హక్కులు , కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హక్కులను,విధులకు సద్వినియం చేసుకొని, వినియోగించుకోవాలని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామేపల్లి ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ ,ఎస్. వెంకటేశ్వర్లు , ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ డి .నాగమణి , బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 13న చలో అసెంబ్లీ వాయిదా
*ఇల్లందు అర్బన్, ప్రభాతవా ర్త*



ఇల్లందు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్‌టి యు సి ఐ అనుబంధం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని రాష్ట్ర కమిటీ ఈనెల 13న చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఒక్కరోజే నడిచి 16 తారీకు నిరవధికంగా వాయిదా పడడం వల్ల చలో అసెంబ్లీ డేట్ ని వాయిదా వేస్తున్నమన్నారు. మరల అసెంబ్లీ సమావేశాలు ఎప్పటిదాకా నడుస్తాయో తెలుసుకుని అసెంబ్లీ డేట్ ని ప్రకటిస్తామని విలేకరులకు పంపిన ఓ ప్రకటనలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి తెలిపారు

### ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే



*కూసుమంచి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :*

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకోసం ప్రభుత్వం చేపడుతున్న సర్వే గట్టుసింగారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సర్వేను మంగళవారం ఎంపీవో రాంచందర్‌రావు, ఏపీవో అప్పారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో రాంచందర్‌రావు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకువచ్చిందని, ఈ యాప్‌లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అవకతవకలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రజలు కూడా సిబ్బందికి సమకరించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్తులకు అవగాహన పరుస్తూ మొదటివిడతలో అత్యంత పేదల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు.




## రూ.15 లక్షల వ్యయంతో శాంతినగర్ కాలనీలో విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని శాంతినగర్ కాలనీ, కూనవరం రోడ్డు ఏరియాలలో ఓల్టేజి సమస్యతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు రెండు విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేశారు. శాంతినగర్ కాలనీలో రూ.10 లక్షల విలువతో, కూనవరం రోడ్డులో రూ.5 లక్షల విలువతో నియంత్రికులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో భద్రాచలం డిఈ జీవన్ కుమార్, ఏడిఈ వేణు విద్యుత్ నియంత్రికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజారావు, సీనియర్ లైనింగ్ ఇన్స్పెక్టర్ జగ్గయ్య , లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మాన్ త్రినాధ్ రెడ్డి, జేఎల్ఎం జగదీష్, కాలనీవాసులు గాదే తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కార్పెంటర్ యూనియన్ ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ భద్రాచలం సిఐటియు అనుబంధం శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన తాడేటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో దహన సంస్కారాల నిమిత్తం కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అనుగోజు మధుసూదనాచారి చేతుల మీదుగా రూ.6600లను మృతుడి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుని పార్థివదేహంపై యూనియన్ గౌరవాధ్యక్షులు ఏ.నరసింహ చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెక్రటరీ అప్పారిరాము మాట్లాడుతూ వారి కుటుంబానికి కార్పెంటర్ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే ఏ కార్పెంటర్ కి ఏ సమస్య వచ్చిన కార్పెంటర్ యూనియన్ ముందు ఉండి ఆ సమస్యను పరిష్కరిస్తుందని అలాగే ప్రతి సభ్యుడు యూనియన్ల సభ్యత్వం తీసుకుని లేబర్ ఇన్సూరెన్స్ నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇల్లా సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చాట్లశ్రీను, గౌరవ సలహాదారులకు బొడ్డోజు శ్రీను, కోశాధికారి కడల రామ్మోహన్, కమిటీ నెంబర్ ఎస్కే షరీఫ్, అను గోజు శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు మంగళవారం ములకపాడు గ్రామం వద్ద క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి ఈ క్రీడలను దుమ్ముగూడెం ఎం ఈ ఓ సున్నం సమ్మయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామ పంచాయతీల పరిధిలో ఎంపిక కాబడిన క్రీడాకారులతో రెండు రోజులపాటు సీఎం కప్ క్రీడలు జరుగుతాయని ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనుటకు పంపనున్నట్లు ఆయన తెలిపారు వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పలువురు టి డి లు పి ఈ టి లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేకంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు

### -భద్రాద్రి యువజన అభివృద్ధి ఫోరమ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో నిర్మాణం పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులు చట్టవ్యతిరేకంగా జరిగాయని భద్రాద్రి యువజన అభివృద్ధి ఫోరమ్ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఆర్డీవో కే.దామోదర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీరామ్ (రాము) మాట్లాడుతూ .. నియమ నిబంధనలకు పాతర వేస్తూ అర్హులని నిర్ధారించకుండా, గ్రామ సభ కోసం వీధి వీధి ప్రచారం చేయకుండా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయకుండా, ఎనిమిది గంటలకు టెంటేసి 9 గంటలకు పీకేసి గ్రామ సభ అయినట్టు అక్రమంగా రికార్డులో రాసుకొని ప్రజలకు విస్మయానికి గురి చేశారని మండిపడ్డారు.0 లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా లాటరీ ద్వారా నిర్ధారించాల్సి ఉండగా అలా చేయకుండా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇష్టారాజ్యంగా ఇచ్చారని, డబల్ బెడ్ రూమ్ నియమ నిబంధన పాటించ నందు వలన తక్షణమే ఆ ఇచ్చిన వారి పేర్లు రద్దుచేసి మరల గ్రామంలో అర్హత ఉన్న పేదవారందరి దరఖాస్తులు తీసుకొని గ్రామసభ ప్రకటన ఊర్లో వీధి వీధి చాటింపు చేసి ఆ తర్వాత గ్రామసభ ఏర్పాటులో లక్కీ డిప్ ద్వారానే అర్హులందరికీ ఇల్లు కేటాయించాలని,లేదంటే ఉన్నత న్యాయస్థానంలో కేసు వేయడం జరుగుతుందని వినతిపత్రం పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం మహిళా అధ్యక్షురాలు నక్క రత్నకుమారి, కో.ఆర్డినేటర్ శాంతకుమార్, అధికార ప్రతినిధి శివకుమార్ జ్యోతి, పింగిలి రమణ, లక్ష్మి, నాగముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

*బూర్గంపహాడ్, డిసెంబర్ 10 , ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు జరిగే మండల స్థాయి సీఎం కప్ క్రీడలను మంగళవారం జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి, జెండాను ఎగుర వేశారు. ఈసందర్భం గా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తయారు చేయడమే ఈ క్రీడల ఉద్దేశ్యమని, పల్లెల్లో నుండి పట్టణాల వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయటమే లక్ష్యంగా ఈ క్రీడాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. మండలంలో గెలిచిన క్రీడాకారులు విన్నర్స్ మాత్రమే జిల్లాలో జరిగే క్రీడలలో పాల్గొనాలని, జిల్లా స్థాయిలో 29 క్రీడాంశాలు జరుగుతాయని తెలిపారు. అనంతరం కబడ్డీ క్రీడాను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ఎదు సింహారాజు, అదనపు ఎస్ఐ నాగభిక్షం, అధ్యాపకులు నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు బర్ల ప్రభాకర్, మహేష్, భూక్య వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయినీలు రవీలాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, యనమదల వేణుగోపాల్, హరికృష్ణ, వెంకట్ నారాయణ, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

### మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి భవానికి ఘనంగా సన్మానం

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 10, ప్రభాత వార్త:*



ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని డిఆర్డిఓ విద్యా చందన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమాల ముగింపు సభ ఐడిఓసి కార్యాలయం డిఆర్‌పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్డిఓ విద్యాచందన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్వహించుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ పోటీలలో గెలుపొందిన వారికి సన్మానం మేమంటోలు బహుకరించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణకు గాను ముసలమడుగు గ్రామ పంచాయితీ పరిధిలోని పెరుమళ్ళ శ్రీను, పినపాక పట్టినగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని గడ్డం ఇందిరాలను సన్మానించారు. అదే విధంగా సాముహిక మరుగుదొడ్డి నిర్వహణలో మోరంపల్లిబంజర్ గ్రామంలో సంత సమీపంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణకు గాను పంచాయితీ సెక్రెటరీ భవానిని ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమోళి, అడిషనల్ డిఆర్డిఓ రవి, బూర్గంపహాడ్ ఎంపీడీవో జమలారెడ్డి, ఏపీవో విజయలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*



దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచకుండా విగ్రహాలు మార్చి పేర్లు మార్చడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు గతంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహానికి అందరూ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించిన వారేనని గుర్తు చేశారు ఎందరో మహానుభావులు మేధావులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అప్పుటి ప్రభుత్వం రూపొందించిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కనితి రాముడు కో కన్వీనర్ ఎండి జానీ పాషా తునికి కామేష్ జిలకర గంగరాజు దామెర్ల శ్రీనివాసరావు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన 39 మంది అరెస్ట్

### జరిమానా, జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ పట్టణ ప్రధాన కూడలల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి పట్టుబడిన 39 మందిని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా న్యాయమూర్తి 38 మందికి రూ. 1000ల జరిమానా, మరొక వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష, రూ. 1000ల జరిమానా విధించారు. జరిమానా కట్టని యెడల అదనంగా మరో ఏడు రోజులు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పునిచ్చారు.

# నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో రోడ్లు మంజూరు చేయాలి

**అళ్లపల్లి డిసెంబర్ 10 ప్రభాత వార్త**

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ఆదివాసులు గిరిజనుల ప్రజలకు ఆనాటి నుండి రోడ్లు లేక కాలయాపనతోనే గడుపుతున్నారని ఇంత నెట్వర్క్ ఇంత టెక్నాలజీ ఉన్నకాలంలో కూడా ప్రజలకు సంబంధించిన అవసరాలకు అనుగుణంగా రోడ్డు లేకపోవడంతో ఆరోగ్య సమస్యలు రవాణా సౌకర్యానికి అనేక ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వాలు పాలకులు గుర్తించి ఈ మానవ జీవన శైలికి అవసరమయ్యే విధంగా నక్సల్స్ ప్రభాత ప్రాంతాలలో రోడ్లు వేయాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పోడియం బాలరాజు బిజెపి నాయకులు మంగళవారం భద్రాద్రి జిల్లా



కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే గిరిజనలు తమ రహదారులు లేక అనేక ఇబ్బంది పడుతున్నారని రహదారులకు అనుగుణంగా రవాణా సౌకర్య మార్గాలు లేవని గిరిజనలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు ఎంతమంది పాలకులు వచ్చినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంటుందని ఇకనైనా మర్కోడు నుండి రేగళ్ల అళ్లపల్లి నుండి పెద్ద వెంకటాపురం గుండాల నుండి రంగాపురం వరకు రోడ్లు మంజూరు చేసి గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వారు కలెక్టర్ గారికి వినతిపత్రం ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ కిసాన్ మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నం బిక్షపతి బిజెపి నాయకులు కేశ గాని శ్రీనివాస్ బీజేపీ జిల్లా నాయకులు గనిబోయిన శ్రీను బిజెపి మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు

# ఆరు వాగ్దానాలు 66 మోసాలతో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసింది

**చంద్రుగొండ ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ఆరోపించారు. ఇటీవల రావికంపాడు గ్రామానికి చెందిన ఇమ్మడి శీను, మూడు ఎకరాల మిర్చి తోటకు నిలువ ఉంచిన నీటితో పురుగుమందు పిచికారి చేయగా అప్పటికే నిల్వ ఉన్న నీటిలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు కలపడంతో మూడు ఎకరాల మిర్చి తోట పూర్తిగా దగ్ధమైంది. దీంతో రైతుకు రూ 10 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. ఇదే విషయాన్ని స్థానిక బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు మంగళవారం ఎండిపోయిన మిర్చి తోటను పరిశీలించారు. అక్కడి నుంచే జిల్లా ఉన్నతాధికారులకు ఫోను ద్వారా రైతు సమస్యను తెలియజేసి. కౌలు రైతును ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో కుళ్లు కుతంత్రాలు ఎక్కువైపోయాయని దీనిలో భాగంగానే కౌలు రైతు నష్టపోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర





ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడం జరిగిందని. ఈ పథకం ద్వారా రైతుకు ఏ నష్టం వాటిల్లిన ప్రమాద బీమా వచ్చే అవకాశం ఉందన్నారు. కానీ రాష్ట్రంలో దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వానికి, బిజెపికి, మంచి పేరు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. దీని ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తన సొంత స్వలాభం కోసం కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున అభ్యర్థులను బరిలో దించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటం కోసం ఆరు వాగ్ధానాలు 66 మోసాలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరపు పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ సభ్యులు నల్లమోతు రఘుపతి రావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, చంద్రుగొండ మండలం బీజేపీ అధ్యక్షులు బోగి కృష్ణ, అన్నపరెడ్డిపల్లి బీజేపీ అధ్యక్షులు దేవి బాల కిరణ్ శర్మ, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మరకాల రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జంగా సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు గుగులోతు మోహన్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు గుగులోతు రాజేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తేజావత్ సురేష్,అన్నపరెడ్డి పల్లి బీజేపీ మాజీ అధ్యక్షులు బాలా వెంకట రెడ్డి, విజయ భాస్కర్, తేజావత్ బాబు తదితరులు పాల్గొన్నారు

## మహిళ మెడలో గొలుసు చోరీ

**చుంచుపల్లి, డిసెంబర్ 10:**



మహిళ మెడలో గొలుసు దొంగిలించిన ఘటన చుంచుపల్లి మండలంలో మంగళవారం ఉదయం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం... చుంచుపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబూక్యాంప్ ప్రాంతంలో పద్మ అనే మహిళ నడుచుకుంటూ వెళ్తోంది. బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి పద్మ మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును దొంగిలించాడు. బాధితురాలు లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీసింది. చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో ఛత్రపతినాథ్‌కు రజత పథకం

**రుద్రంపూర్, డిసెంబర్ 10:**

చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న చత్రపతి నాథ్ ఈనెల 7,8 తేదీలలో 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ సింగరేణి స్విమ్మింగ్ పూల్ భూపాల్ పల్లిలో జరిగింది. ఈ సిమ్మింగ్ పోటీల్లో చత్రపతి నాథ్ 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో రజత సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి సదరు విద్యార్థి చత్రపతి నాథ్‌ను అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## విద్యార్థులకు పుస్తకాలను బహుకరించిన సొసైటీ కార్యదర్శి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10:**



సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ అనేక పుస్తకాలను సింగరేణి విద్య సంస్థల లైబ్రరీలకు, పేద విద్యార్థులకు బహుకరించారు. తన వద్ద గల పుస్తకాలను ఎస్ఎస్‌సీ వరకు ఒక కేటగిరీగా విభజించి అనేక ఒలంపియాడ్ పుస్తకాలు, అట్లాసు, నిఘంటువులు, తెలుగు పుస్తకాలను సింగరేణి హై స్కూల్ సాయి సుజాత, మాథ్స్, ఒలంపియాడ్ సమన్వయకర్త పుల్ సింగ్, తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్. ప్రసన్నలకు పాఠశాల లైబ్రరీ నిమిత్తం అందజేశారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, తెలుగు, కంప్యూటర్ సైన్స్, వాణిజ్యం వ్యాపార నిర్వహణ, వత్తి నిర్వహణ పుస్తకాలను సింగరేణి మహిళా డిగ్ర కళాశాల ప్రధాన అధ్యాపకురాలు డాక్టర్ చింత. శారద, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ జి. శైలజకు అందజేశారు. జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ కు సంబంధించిన అనేక పుస్తకాలు, బిట్‌సాట్ పుస్తకాలు, చరిత్ర, తెలుగు, ఆత్మవిశ్వాసం కు సంబంధించిన మరియు అర్థశాస్త్రం పుస్తకాలను సింగరేణి బాలికల జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాకుపరాలు శ్రీలత, రమాదేవి, కెమిస్ట్రీ లెక్చరర్ శ్రవణి, ఫిజిక్స్ లెక్చరర్‌లకు అందజేశారు. సింగరేణిలోని అధికారులు, కార్మికులు తమ వద్ద ఉన్నపుస్తకాలను సింగరేణి విద్యాసంస్థలలో చదువుతున్న పేద విద్యార్థులకు బహుకరించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి ఉదారతను సింగరేణి విద్యాసంస్థల బోధన సిబ్బంది కొనియాడారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పిఓ



**అళ్లపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మర్కోడు ఆశ్రమ పాఠశాలల్లో ఐటీడీఏ పీఓ బి రాహుల్ మంగళవారం సందర్శించారు . ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులు విద్యార్థులుతో మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి క్రీడల పట్ల విద్యార్థులకు ఎక్కువ ఉత్సాహంగా ఉండటంతో ముఖ్యంగా హాకీ క్రీడలలో ఈ పాఠశాల రాష్ట్రస్థాయికి వెళ్లి ఆడడంతో ప్రత్యేకంగా విద్యార్థులకు భవిష్యత్తులో విద్యార్థులు ఇంకా ముందుకు వెళ్లాలని ఒక చదువులోనే కాకుండా క్రీడల పోటీలలో రాణించాలని ప్రత్యేక దృష్టితో ఈ పాఠశాలలోనే ఈ ఆటలకు సంబంధించిన విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్నామని వారన్నారు. ఇదే కాకుండా విద్యార్థులు తో మమేకమై పాఠశాలలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మేను పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితులు విద్యార్థులకు సదువుపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని ఉపాధ్యాయుల పరిస్థితులను గురించి పాఠశాల పరిస్థితుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో హాకీ ఆడటంతో మాకు చాలా ఆనందకరంగా ఉన్నదని అందుకనే మీకు ప్రత్యేకంగా మీరు క్రీడలు ఆడటానికి కిట్లు పంపిణీ చేస్తున్నామని వారు అన్నారు కార్యక్రమంలో డిడి మన్నెమ్మ స్పోర్ట్స్ ఉపాధ్యాయులు గోపాలరావు ఏటిడిఓ రాధమ్మ ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**ములకలపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ రాజకీయ అంశంపై ములకలపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈక్రమంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహంకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, మాజీ జెడ్పీటిసిలు సున్నం నాగమణిలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో విఫలమైందన్నారు. ప్రజలు ఆశించిన మార్పును పక్కనపెట్టి తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చడం, తెలంగాణ లోగోను మార్చడం, సచివాలయం గేట్లు మార్చడం, టిఎస్‌ని టిజిగా మార్చడం వంటివాటిపై దృష్టిపెట్టిందన్నారు. మార్పు అంటే ఇదేనా అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లికి బదులు కాంగ్రెస్ తల్లిని పెట్టడాన్ని రాష్ట్ర అధిష్ఠానం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార క్రమంలో మాజీ ఎంపటిసి శనగపాటి మోహరమణి, మాజీ సర్పంచ్ బైట రాజేష్, నాయకులు శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, సున్నం సత్యనారాయణ, తుర్రం శ్రీను, చందర్, సుందర్‌రావు, బైటి రాము, వెంకటేశ్వర్లు, వెంకన్న, హనుమంతు, తానం కృష్ణ, ఎస్‌కె రఫీ, భిక్షం, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి సీఎం కప్ పోటీలు




***జూలూరుపాడు, డిసెంబర్ 10:***
జూలూరుపాడు మండలంలోని జెడ్పీఎస్ఎస్ హై స్కూల్ లో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ ఆటలు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూలూరుపాడు మండల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రుక్మిణి దేవి, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీ ఓ, పాలకొల్లు ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, వివిధ పాఠశాల పిడీలు మరియు పీఈటీలు గ్రామ పంచాయతీ నుంచి సెక్రెటరీలు హాజరవ్వటం జరిగింది. ఈ క్రీడలు ఎంతో ఘనంగా ప్రారంభమైనాయి. ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ ... క్రీడలు ప్రతి మనిషికి ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని శారీరక దేహదారుఢ్యాన్ని ఐక్యమత్యాన్ని దేశ గౌరవాన్ని పెంచుతాయని, చిన్న వయసు నుంచే ఈ క్రీడలు ఆడటం అలవాటు చేసుకుంటే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, క్రీడాకారులుగా ఎదగవచ్చునని, దృఢమైన ఆరోగ్యాన్ని పొందుతారని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఇందులో భాగంగా కబడ్డీలో ప్రథమ స్థానం సూరారం గ్రామపంచాయతీ టీం, ద్వితీయ స్థానం పంచాయతీ టీం, జూనియర్ వాలీబాల్ లో ప్రథమ స్థానం గుండెపుడి గ్రామపంచాయతీ, ద్వితీయ స్థానం కరివారిగూడెం గ్రామపంచాయతీ, విజయాలు సాధించి ఇందులో ప్రతిభ చూపించిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 16,17,18,19 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయటం జరిగింది. బుధవారం ఉదయం సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికలకు స్పోర్ట్స్ ఈవెంట్స్ ను నిర్వహిస్తామని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బి. జుంకిలాల్ తెలియజేసినారు.

## ఉద్దేశపూర్వకంగానే నన్ను విధుల నుంచి తొలగించారు - కాలేజీ ఎదుట మహిళా వాచ్‌మెన్ ధర్నా

***పాల్వంచ క్రైం, డిసెంబర్ 10:***



పాల్వంచకు చెందిన జినుగు ఉష పాల్వంచలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీలో ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీ నుంచి పార్ట్ టైం వాచ్మెన్ గా జాయిన్ అయినాను, సెప్టెంబర్ నెల పూర్తిగా చేశాను. అక్టోబర్‌లో కూడా కొన్ని రోజుల వరకు వాచ్ ఉమెన్‌గా పనిచేస్తున్న క్రమంలో సొసైటీ నిబంధనల ప్రకారం పార్ట్ టైంలో ఉన్నటువంటి నాన్ టీచింగ్ ఏ ఉద్యోగి అయినను కూడా అవుట్సోర్సింగ్ లో మార్చాలి వారి జీతం కూడా ఔట్సోర్సింగ్ లో చేయాలని అన్నారు. అప్పుడు ప్రిన్సిపాల్ స్వరూపారాణి నన్ను ఎలాగైనా పంపించేయాలని ద్వేషంతో నన్ను తన ఛాంబర్ లోనికి పిలిపించుకొని ఉష మిమ్మల్ని ఔట్సోర్సింగ్‌లోకి మార్చమని సొసైటీ నుండి ఆర్డర్స్ వచ్చాయని, అందుకు 2 లేదా 3 లక్షలు కట్టాలి అందుకు ఎక్కువ సమయం కూడా లేదు మరి ఎలా ఏమంటారు అని ఒక రకమైనటువంటి కంఠస్వరంతో నన్ను అడిగారని, నువ్వు ప్రతిరోజు నైట్ డ్యూటీ కూడా చేయాలి దానికి నేను సరే మేడం అని అనగానే ఏంటి సరే ఆ నువ్వు ఏమనుకుంటున్నావు నా గురించి నీకు ఏం తెలుసు? నువ్వు ఏం చూసుకొని ఇలా మాట్లాడుతున్నావ్ అని పెద్దపెద్దగా అరుపులతో నామీద కోపంగా మాట్లాడారు. నేను వెంటనే మేడం మీరు నాకు నా కుటుంబానికి పిల్లలకు దారి చూపిన వారవుతారు మీరు చెప్పిన విధంగానే డబ్బులు కట్టుకుంటాను. నేను ఉద్యోగం చేస్తాను అని అనగానే వెంటనే నీ వెనకాల స్వేరోస్ ఉన్నారని పొగరుతో మాట్లాడుతున్నావా నన్ను నువ్వు కానీ ఆ స్వేరోస్ కానీ ఎవరు నన్ను ఏమి చేయలేరు అని అంటూ నీకు కంప్యూటర్ వర్క్ రాదు టైపింగ్ రాదు ఆఫీస్ వర్క్ రాదు ఎలక్ట్రిషన్ పని తెలియదు అని కోపంతో మాట్లాడి ఇంటికి వెళ్ళిపోయారు. నేను యధావిధిగా రోజు డ్యూటీ కి వెళ్తున్నాను ఆరోజు నుండి నేను మేడంని విష్ చేసినా మేడం నన్ను చూడకుండా మొహం తిప్పుకొని వెళ్లిపోయేవారు. నాపై కక్షతోనే ప్రిన్సిపాల్ నన్ను డ్యూటీ కి రావద్దని చెప్పారు. తనకు న్యాయం చేయాలని, తనను విధుల్లో కొనసాగించాలని, అకారణంగా తనను విధుల నుంచి తొలగించడం సరికాదని నిరసన చేపట్టారు. కళాశాల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

## 15న ఉమ్మడి జిల్లా బాక్సింగ్ జట్టు ఎంపికలు

**కొత్తగూడెం టౌన్:** తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలురు, బాలికలకు ఈ నెల 20, 21 తేదీల్లో, ఎలైట్ మెన్‌కు 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికలను ఈ నెల 15వ తేదీన స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లయ్య ఆదివ్ తెలిపారు. మరింత సమాచారం కోసం కోచ్ సత్యబాబు - 9299903203 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ప్రజా రగ్ జోళ్ యాత్ర కు సంఘీభావం తెలిపిన గిరిజన రాష్ట్ర నాయకులు నవీన్ రాథోడ్



***జూలూరుపాడు, డిసెంబర్ 10:***
సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా రగ్ జోళ్ యాత్ర మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ గిరిజన ముద్దుబిడ్డ, గిరిజన రాష్ట్ర నాయకులు నవీన్ రాథోడ్ చేతికి బల్లేము (బర్చి) అందజేసి సాంప్రదాయంగా పాదయాత్రను జూలూరుపాడు మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ప్రారంభించింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న ప్రజా రగ్ జోళ్ యాత్రకు ఘన స్వాగతం పలికి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, నాగరాజు నాయక్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మరియు వివిధ కుల సంఘాల నాయకులు మరియు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల 27వ వార్షికోత్సవం



***జూలూరుపాడు, డిసెంబర్ 10:***
జూలూరుపాడు మండలకేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల 27వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, సాయి ఎక్సలెంట్ పాఠశాల వ్యవస్థాపకులు గొల్లమండల రమేష్, ప్రధానోపాధ్యాయులు శారద, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... సాయి ఎక్సలెంట్ పాఠశాల వార్షకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషకరమని సాయి ఎక్సలెంట్ స్కూల్ మొట్ట మొదటి సారిగా ముగ్గురు విద్యార్థులతో ప్రారంభించి ఇప్పుడు 1000 మంది విద్యార్థులు చదువు కోవడం చాలా





సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు, నవోదయ, గురుకుల పాఠశాల కోచింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షల్లో ఎక్కువ సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధతో అభ్యసించి ప్రతి విద్యార్థి కూడా భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని, అంతేకాకుండా సాయి ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం కూడ ప్రస్తుత, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సాంకేతిక విద్యను అభ్యసించాలని సూచిస్తూ, ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా విద్యార్థులు పోటీ పరీక్షలలో మరిన్ని సీట్లు సాధించే విధంగా కోచింగు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సెక్రెటరీ జో, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారావు, సాయి ఎక్సెలెంట్ పాఠశాల డైరెక్టర్ హుస్సేన్, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులు శివకుమారి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెలెంట్ పాఠశాల ఉపాధ్యాయులు సరిత, అనిత, నభీన, జమున, ఉదయభాను, సాహితీ, సుజాత, దుర్గ భవాని, సత్యవతి, పావని, సరిత, నవ్య, కళ్యాణి, కుమారి, అరుణ, పద్మ, అఖిల, హరిత, రజిత, రాంబాబు, రామ్ కుమార్, భద్రం, నరసింహారావు, శాంతమ్మ, భారతమ్మ , విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు పెద్దలు వేల్పుల నరసింహారావు పాల్గొన్నారు.





### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

## సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు





***కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10:***
సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు సమగ్రశిక్ష ఉద్యోగులు చేసిన నిరసన దీక్షలు ముగిశాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో మంగళవారం నుంచి సమగ్రశిక్ష ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్యా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెశిబిరంలో కేజీబీవీ బోధన బోధ నేతర సిబ్బంది, యుఆర్ఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు, మెసెంజర్లు పాల్గొనడంతో కేజీబీవీ లలో బోధన ఆగిపోయినది రానున్న రెండు నుంచి మూడు నెలల్లో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలు ఉన్నాయి. కానీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడడంతో ఉద్యోగులు ఆగ్రహానికి గురై సమ్మెబాట పట్టడం జరిగినది. ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరితో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఉద్యోగస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయాన్ని తాళాలు వేయడంతో మండలానికి సంబంధించిన విద్యాపరమైన విషయాలు క్రోడీకరించేవారు లేక మండల విద్యాధికారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు పూర్తిస్థాయి మద్దతు తెలపడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పి.సిద్దయ్య, ముఖ్య సలహాదారులు వనమా సురేష్ సేవ్యా, అర్జున, పార్వతి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు సంతు, కవిత, పద్మజ జిల్లాలోని అందరూ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు నీరు విడుదల చేయాలి



***పాల్వంచ టౌన్, డిసెంబర్ 10:***
పాత పాల్వంచలోని చింతలచెర్వు క్రింద పంటలు పండిస్తున్న ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళవారం చింతలచెర్వు కట్ట వద్ద జరిగిన ఆయకట్టు రైతుల సమావేశంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల ఇరిగేషన్ నిని అర్జున్ తో ఫోన్లో మాట్లాడారు. యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలనీ కోరారు. స్పందించిన ఇరిగేషన్ నిని అర్జున్ పంటకు నీరివ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, రైతులు యాసంగి పంటను వేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల కు, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కాల్వ ప్రకాశరావు, వనమా సత్యనారాయణ, ధర్మరాజుల వెంకటేశ్వర్లు, లోగాని సురేష్, బొడ్డు రాములు, యాదయ్య, నర్సింహారావు, పిడుగు వెంకన్న, వెంకట్రావు, దామెర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

ముదిగొండ ప్రభాతవార్త డిసెంబర్ 10

.తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి సొంత ఇంటికాలను నెరవేర్చేందుకు ఎంతో ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ఇల్లు కావలసిన నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వివరాలను మొబైల్ వ్యాప్ ద్వారా సేకరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సచివాలయంలో మొబైల్ వ్యాప్ ను ప్రారంభించారు. ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండల పరిధిలోని మేడేపల్లి, ముదిగొండ, కట్టకూరు, మాదాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వివరాల సేకరణ పరిశీలించారు.మొదట మేడేపల్లి గ్రామంలో ఎంపీఓ కిషోర్ వాల్మీకి పంచాయతీ కార్యదర్శి



పగడాల రమ్యతో కలిసి డిపిఓ ఆశలత ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదాదు వివరాలను మొబైల్లో పొందుపరిచే విధానంపై పంచాయతీ కార్యదర్శి రమ్యతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పకడ్బందీగా తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా చేయాలని వివరాలను ఎంతో గోప్యంగా ఉంచాలని ఆమె సూచించారు. నిర్దేశించిన సమయం కల్లా మొబైల్ ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు.డిపివో ఆశాలత వెంట మండల ఎంపీఓ కిషోర్ వాల్మీకి, పంచాయతీ కార్యదర్శి పగడాల రమ్య,రామకృష్ణ, స్రవంతి, రాధాకృష్ణ, మేడేపల్లి లో మండల మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుంచెం లింగయ్య, సామినేని రమేష్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ కూడా కాలేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతులు లేఖలు
## రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట
## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



బోనకల్ : ప్రభాతవార్త,,

రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ కూడా కాలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తూటికుంట్ల రైతులు మంగళవారం లేఖలు వ్రాశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలు రుణమాఫీ లో ఏబై శాతం కూడా రైతు రుణమాఫీ కాలేదు అని,లక్ష మంది రైతులకు పైగా జిల్లా లో రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్పడింది అన్నారు, రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ఉంటుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్యమంత్రి కి లేఖలు పంపాలని కోరారు. లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగున పేర్చే ప్రయత్నం అన్నారు, ఖమ్మం జిల్లాలో బ్యాంకు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసే బాధ్యత జిల్లా నుంచి ఉన్న ముగ్గురు మంత్రులు తీసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ , దొండ పాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, మాజీ ఎంపిటిసి గుమ్మా ముత్తరావు, రైతులు పాల్గొన్నారు

# కబడ్డీ మండల విజేత రావినూతల జట్టు

బోనకల్. ప్రభాతవార్త,,

మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలో సీఎం 2024 మండల స్థాయి కప్పు పోటీలను మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొన్నారు. అనంతరం గ్రామీణ అవతల ఉన్నత పాఠశాలలోనే బహుమతుల ప్రధాన ఉత్సవ సభను నిర్వహించారు. వివిధ విభాగాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మండల



అధికారులు బహుమతులను అందజేశారు. కబడ్డీ విభాగంలో రావినూతల పాఠశాల ఖో ఖో విభాగంలో ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల వాలీబాల్ పోటీలలో ఆళ్లపాడు ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాలను సాధించాయి. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈ జట్లను జిల్లా స్థాయిలో జరగ పోటీలలో పాల్గొననున్నారు. విజేతలకు మండల తహసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్ ఎంపీడీవో రురావత్ రమాదేవి ఎస్సై కడగండ్ల మధుబాబు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య బహుమతులను, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభేద విభాగాలుల నిర్వహించిన క్రీడా పోటీలలో అనేకమంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల ప్రతిభను తాము స్వయంగా చూసామన్నారు. ప్రతి క్రీడాకారుడు తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మధిర డిసెంబర్ 10 ప్రభాతవార్త



డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ద్వారా మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంగళవారం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మధిర పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.3 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా లతోపాటు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# యాసంగి కూరగాయల సాగుపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన

కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో యాసంగి కూరగాయల సాగు వంటి అంశాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.రైతులకు పలు సూచనలు కూడా చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంవి మధుసూదన్,ఎంపిడివో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు బి.శ్రీకన్య, పి.వేదిత, జి.ఉష, బి.జగదీశ్వర్, ఏ.రవికుమార్, జి.దీపక్‌రెడ్డి, రైతులు పోలూరి రామచంద్రయ్య,దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, అజ్మీరా రాందాస్,భూక్యా సీతారాములు, చల్లగుండ్ల ప్రభాకర్, జర్పల రవీందర్, మల్లెంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి
# అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి



బోనకల్, ప్రభాతవార్త,,

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బోనకల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే ను మంగళవారం డిఆర్డిఏ పీ డీ ఆర్. సన్యాసయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ ద్వారా సంబంధిత యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి సొంత స్థలం కలిగి ఉన్నారా? పాత పెంకుటింట్లో ఉంటున్నారా? రేకుల ఇంట్లో వుంటున్నారా లేక పక్క గృహమా? తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్ లైన్ ఎన్ని వివరాలను అప్ లో చేశారని అధికారుల నుండి సమాచారం సేకరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు ఆయనకు తెలిపారు. సాంకేతిక ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం స్థానిక తహశీల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, వెలుగు ఏపిఎం వై పద్మలత, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఇల్లూరు పాఠశాల ఎంపిక

మధిర డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ ఎంపికైంది. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలలో 9 10 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్



సైన్స్ ఫేర్ నందు మధిర మండలం జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లూరు పాఠశాల జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. మంగళవారం జరిగిన ముగింపు సమావేశంలో సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థి సిహెచ్. జగదీష్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎండి అబ్దుల్ రషీద్ కు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతుల మీదగా విద్యార్థికి జ్ఞాపికను ప్రశంస పత్రాన్ని అందజేశారు. విద్యార్థి జగదీష్ ను పాఠశాల హెడ్మాస్టర్ ఎండి అబ్దుల్ రషీద్ లను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు ఏపీపీసీ చైర్మన్ అభినందించారు.

# విన్నెకటాయపాలెంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

*రఘునాధపాలెం డిసెంబర్ 10 ప్రభాత వార్త*

రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ శ్రీబీబీ స్కూల్ నందు మండల స్థాయి సిఎం కప్ 2024 ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ గారు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడా కారుల యొక్క ప్రతిభను గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి కి రూపకల్పన చేయటమే ప్రభుత్వ యొక్క ఉద్దేశం. కాబట్టి క్రీడాకారులు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనపర్చవలస్సిందిగా తెలియజేసినారు.ఆరోగ్యంమే మహాభాగ్యం గెలుపు ఓటమి అనేది సహజం కానీ క్రీడల్లో ప్రతి ఒక్కరూ రోజు రోజు కు తమ యొక్క క్రీడలను మెరుగు పరుచు కోవాలని విద్యార్థులకు సూచించారు..ఈకార్యక్రమంలో తహసీల్దార్ విల్సన్ , మండల విద్యా అధికారి రాములు ,బీబీ శ్రీమన్నారాయణ గారు,శిగిగి ఆదర్శ్ గారు, పంచాయతీ కార్యదర్శి బి.కృష్ణ గారు, టీచర్ విరబాబు గారు,వివిధ గ్రామాల నుండి వచ్చిన శిగిగి లు , క్రీడాకారులు, ఆరోగ్య కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు చేసుకోండి

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయ

*ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాత వార్త :*

జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా, మండల ప్రజా పరిషత్, మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు నిమిత్తం ఈ పాస్ వెబ్సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న వారికి న్యూ స్కీం క్రింద బాలురకు సంవత్సరానికి వెయ్యి, బాలికలకు సంవత్సరానికి పదిహేను వందల రూపాయలు, రాజీవ్ విద్య దీవెన క్రింద 9, 10వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు మీ సేవ నుండి పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు స్కూల్ బోనఫైడ్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు ఆన్ లైన్ దరఖాస్తుకు జత చేసి సంబంధిత పాఠశాల ద్వారా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాలకు ఖమ్మం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9848674535, మధిర, సత్తుపల్లి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9440581134, 9951232149, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సెల్ నెంబర్ 6302309725 నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# హెల్త్ వర్కర్ల అక్రమ అరెస్టు పై నిరస న

*రఘునాధపాలెం డిసెంబర్10 ప్రభాత వార్త*

హెల్త్ వర్కర్ల అక్రమ అరెస్టు ల పై రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్.నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతియుత పద్ధతులలో తమ సమస్యలు తెలిపేందుకు హైదరాబాద్ వెళ్లే ఆశ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం పై వారు మండిపడ్డారు.ఆరోగ్య సేవలు అందించే హెల్త్ వర్క్ లను అరెస్ట్ చేయడం మంచిది కాదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా అని.. సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జల్లారపు మంగ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కూచిపూడి నరేష్, హెల్త్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు విజయ,అరుణ,దనమ్మ, సలోమి, అన్నూర్య, సావిత్రి, బెబి తదితరులు పాల్గొన్నారు.



# 11,12,13 తేదిలో కార్పొరేషన్ పరిధిలో సీఎం కప్ పోటీ లు ప్రారంభం

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 10 ప్రభాత వార్త*

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రీడాకారులకు తెలియజేయునది ఏమనగా సీఎం కప్ 2024 సందర్భంగా డిసెంబర్ 11, 12, 13 తేదీలలో సర్దార్ పటేల్ స్టేడియం నందు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో కబడ్డీ, కోకో, వాలీబాల్ ,ఫుట్బాల్ ,యోగ, మరియు అతలాటిక్స్ క్రీడలలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది కమీషనర్ అభిషేక్ తెలిపారు.కబడ్డీ కోకో ,వాలీబాల్ క్రీడలకు వయోపరిమితి లేదు ఏ వయసు వారైనాను పాల్గొనవచ్చు. వాలీబాల్ క్రీడకు 18 సంవత్సరాలు లోపు వారు మాత్రమే పాల్గొనాలి అథ్లెటిక్స్ క్రీడలలో 14 సంవత్సరాల లోపు వారికి 20 సంవత్సరాలు లోపు వారికి 20 సంవత్సరాలు పైబడిన వారికి వేరువేరుగా పోటీలు నిర్వహించబడును యోగా క్రీడ నందు కూడా వివిధ వయసు వారికి నిర్వహించబడును. ప్రారంభం బుధవారం ఉదయం 9 గంటలకి ప్రారంభం కానున్నయి.

# తలసేమియా చిన్నారులకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది

## ఏ.ఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 10 ప్రభాత వార్త*

తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తం కొరత రానివ్వమని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారికి అవసరమైన రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి అన్నారు. మంగళవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో తలసేమియా చిన్నారులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. చిన్నారులు క్రమం తప్పకుండా వైద్యులు, సంస్థ బాధ్యులు సూచనల మేరకు మందులు వేసుకోవాలన్నారు. తల్లిద oడ్రులు చిన్నారులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. చిన్నారులను రక్షించుకోవడంలో సంస్థ బాధ్యులకు, వైద్యులకు ఎంత బాధ్యత ఉందో తల్లిదండ్రులకు అంతకన్నా ఎక్కువ బాధ్యత ఉంటుందని అన్నారు. ఏ.ఆర్ ఏసిపి నరసయ్య మాట్లాడుతూ.. అభినందనీయం అన్నారు. సంకల్ప సంస్థ 15 ఏళ్లుగా చిన్నారుల రక్షణ కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమైనవని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ గార్గే జన్మదినం సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలసీమ చిన్నారులకు అవసరమైన రూ.50 వేల విలువగల ఐరన్ చిలేషన్ మిషన్ ను నార్వేకి చెందిన శ్రీనివాస్ రెడ్డి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి నరసయ్య, డాక్టర్ డి నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి రవిచందర్, పి పావని, పి అనిత, పి.ఉదయ్భాస్కర్, దేవి అప్పారెడ్డి, జె.సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలంలో మూడు దశాబ్దాలుగా ప్రతి యేటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకుడు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్లు తెలిపారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేశారు. టోర్నమెంట్లో విజేతకు రూ.50వేలు, ట్రోఫీ, అదేవిధంగా రన్నర్స్ కు రూ.30,000 వేలు,ట్రోఫీ వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 20వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్ ఎస్కె సలీం,అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించగలరని వెల్లడించారు. గత 30 ఏళ్లుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈసారి నిర్వహించే ఈ టోర్నమెంట్ కూడా ఎప్పటిలాగే అందరూ తమ అమూల్యమైన సలహాలు, సహకారం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు), ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక తెలంగాణ తల్లి

## -గతంలో ఉన్న విగ్రహాన్ని కొనసాగించాలి ...బిఆర్ఎస్ పార్టీ

*భద్రాచలంకైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ విగ్రహం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా ఉందని అట్టి విగ్రహాన్ని కొనసాగింపు చేయాలని



అన్నారు.ఉద్యమ సమయంలో మేధావులు ఉద్యమకారులు ఎందరో నివాళులర్పించిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని ఉద్ఘాటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విగ్రహాలు మార్చడం, పేర్లు మార్చడం వల్ల ఉపయోగం లేదని అన్నారు.నేడు ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కూడా గతంలో ఈ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయని, అప్పుడు లేని ఆలోచన ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకొని పాత విగ్రహాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, మండల పార్టీ నాయకులు బత్తుల నరసింహులు, గుంజ ఏడుకొండలు, రామకృష్ణ, చిట్టిమల్ల అనిల్,అంబటి కర కృష్ణ, యువజన నాయకులు బద్ది బాబి, ప్రదీప్, రాసాల శివకుమార్, అంబటి కర్ర రవి వర్మ, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి,సలోమి, ప్రియాంక, కల్లూరి శ్రీరాములు, సోంపాక మధు, రోహిత్ పాషా తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి పది రోజులపాటు ఇందిరమ్మ ఇళ్ల సర్వే

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 10 ప్రభాత వార్త*

ఇంది రమ్మ ఇ్లసర్వేయర్లు పది రోజు ల పాటు ఇంటింటికి రావడం జరుగుతుంది,కావున డివిజన్ లోని ప్రజలందరూ అధికారులు అడిగిన పత్రాలు ఇంటి డాక్యుమెంట్స్ గాని, ఇంటి పట్టా గాని, ఇంటి నెంబర్ గాని,ఇంటి పన్ను కట్టిన రసీదు గానీ మరియు ఆధార్ కార్డు రెడీగా దగ్గర ఉంచుకొని ఇంటికి వచ్చిన అధికారులకు చూపించాలని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ అన్నారు.. ఈ సర్వేలో పాషా, నర్సి రెడ్డి, బాలు,శివరాం, శ్యామల, నల్లగట్ల శ్రీనివాసరావు, జాకీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ముగింపు పాలనలా ఉంది

**గత ప్రభుత్వ పాలనను గుర్తు చేస్తుంది**

**ఆశ వర్కర్లపై ప్రభుత్వ దమనకాండని ఖండించండివిలేకరుల సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు**

*ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సభలు పేరిట ప్రజాపాలన కార్యక్రమాలు చాలా అట్టహాసంగా, ఆడంబరంగా నిర్వహిస్తున్నారని, ఏడాది పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగిస్తున్నామని చెబుతున్నారని, ప్రజా పాలన ముగింపు పాలనగా ఉందని, గత ప్రభుత్వ పాలనను గుర్తు వచ్చేలా పాలన సాగుతుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాదులో ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాదుకు పిలుపునిచ్చారని, ఈ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ఖమ్మం జిల్లాలో సోమవారం సాయంత్రం నుండి ఆశా కార్యకర్తల ఇండ్లకు పోలీసులు వెళ్లి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని స్టేషన్‌కి రావాలని ఒత్తిడి చేస్తున్నారని, సోమవారం రాత్రి ఖమ్మంలోని అన్ని ప్రాంతాల్లో పోలీసులు వారి ఇళ్లకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేసి సుమారు 150 మందిని అరెస్ట్ చేశారని అన్నారు. ఆశ వర్కర్లు తమ సమస్యలు చెప్పుకోవడానికి హైదరాబాద్ పోతుంటే ధర్నా నిర్వహించి ధర్నా అనంతరం వారి ప్రతినిధి వర్గం వెళ్లి అసెంబ్లీలో అధికారులు కలిసి సమస్య పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇస్తారని, ఇదేం కొత్త కాదని అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ట్రేడ్ యూనియన్లు ఇతర కార్మిక సంఘాలు గాని అనేక సంస్థలు గాని తమ డిమాండ్లను చెప్పుకోవడానికి వారి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ద్వారా బడ్జెట్ సమావేశాల్లో పరిష్కారం దొరుకుతుందని వెళ్తుంటారని, ఇది కొత్తదేం కాదని, గత ప్రభుత్వం ఇలాగే చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే వ్యవహరిస్తుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ధర్నాలు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్లు పరిష్కరించాలని చేస్తుంటారని అన్నారు. ఇటీవల కాలంలో ఏ చిన్న ధర్నా చేసినా పోలీసులు ఆయా ప్రాంతాల్లోని వారిని ఆరెస్టులు చేస్తున్నారని అన్నారు. గత నెలలో కల్లూరు మండలంలో పంటలు ఎండిపోతున్నాయని చెప్పి నీటిని విడుదల చేయాలని రైతులు డిఇ కార్యాలయం వద్ద ధర్నాకి పిలుపునిస్తే ఖమ్మం నగరంలోని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వైరాలో ఉన్న బొంతు రాంబాబులను హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెటారని, చిన్నపాటి ధర్నా చేయడం కోసం రైతులు పొలాలు ఎండిపోతున్నాయని ఒక అధికారి దగ్గరికి పోవడానికి కూడా స్వేచ్ఛ లేదని అన్నారు. ప్రజా పాలన కొనసాగించాలా..... ప్రజా పాలన ముగించి టిఆర్ఎస్ పాలనలా సాగిస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి కనిపిస్తుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మాట చెప్పారని తెలంగాణ ప్రజలు ఆకలి దప్పులకి ఓర్చుకుంటారు గాని స్వేచ్ఛ మీద దాడి చేస్తే సహించరని చెప్పిన మాట అందరికీ గుర్తుండే ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ మంత్రులకు గుర్తుంటే ఇలాంటి పనులు చేయరని, అది ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలు నిజంగానే ఆకలిదప్పుల్కనెనా భరిస్తారు గానీ, ప్రజాస్వామ్యం లేకుండా చేస్తే మాత్రం భరించరని, అందుకే ప్రజాస్వామ్యం కావాలని కోరుకున్న ప్రజలు కేసీఆర్ ని ఇంటికి పంపించి కాంగ్రెస్‌ను గెలిపించారని అన్నారు. అది మర్చిపోయి కేసీఆర్ విధానాలే అవలంభిస్తే కాంగ్రెస్‌కు కూడా అదే గతి పడుతుందని, అవి మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో కార్మిక సంఘాలు తమ సమస్య చెప్పుకోవడానికి ఆందోళన చేస్తుంటారని, దాన్ని స్వాగతించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆశాలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేబర్ కమిషనర్ రిపోర్ట్ చేసిందని కానీ ఆచరణలో చేయడం లేదని అన్నారు. ఆశాలు కనీసం 18,000 ఇవ్వాలని కోరుతున్నారని, వారికి అది ఫిక్స్ చేయడం లేదని, వారు ఇప్పటికే పల్స్ పోలియో, లెప్రసీ తదితర కార్యక్రమాలు చేసి ఉన్నారని, వాటికి కూడా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటిని కూడా ఇంతవరకు ఇవ్వలేదని అవి కూడా బకాయిలు ఉన్నాయని వారు పనిచేసిన కూలి డబ్బులు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెట్టి వారికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆశ కార్యకర్తల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఫీభావంగా ధర్నాలో పాల్గొన్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశా వర్కర్లు 108 రోజులు పాటు సమ్మె చేశారని, ఆ సమ్మెలో పట్టించుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని ఆరోపించారు. పట్టించుకోకుండా పైగా ఆశ వర్కర్లను ఐక్యంగా లేకుండా విడదీసేందుకు పలు ప్రయత్నాలు చేశారని, వారిని విచ్ఛిన్నం చేసేందుకు కూడా పలు విధాలుగా ప్రయత్నం చేశారని ఆరోపించారు. అదే బిఆర్ఎస్ ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని, ఈ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదన్నారు. ఆశాలు గురించి చర్చించడం గాని పోరాటం చేసే 2నెతిహక్కు గాని బిఆర్ఎస్‌కు లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన విధంగా ఏ ప్రభుత్వం వ్యవహరించలేదు అన్నారు. ఇప్పుడొచ్చి మద్దతు ప్రకటించడం కార్మికుల్ని మోసం చేయడం తప్ప మరోటి కాదన్నారు. బిఆర్ఎస్ గతంలో ఆశ వర్కర్ల పట్ల అనుసరించిన తీరు తప్పును గుర్తు చేసుకుంటే బావుంటుందని అన్నారు. బిఆర్ఎస్ రాజకీయ ప్రయోజనాలు పొందటానికి ఈ విధంగా చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పద్ధతి మార్చుకుంటే మంచిదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఆశా కార్యకర్తలను, నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు



## తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

**సమత సైనిక్ దళ్ ఏపీ అధ్యక్షుల పై ఆరోపణలు మంచిది కాదు**

**విలేకరుల సమావేశంలో తెలంగాణ అధ్యక్షులు పాపగంటి సుధాకర్**

*ఖమ్మం డిసెంబర్ 10, ప్రభాత వార్త :*

సమత సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఏసు పోగు నాగేశ్వరరావు పై కొంతమంది తప్పుడు ఆరోపణలు చేయటం మంచిది కాదని, ఆయన్ను అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు చేస్తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలంగాణ రాష్ట్ర సమత సైనిక్ దళ్ అధ్యక్షులు పాపగంటి సుధాకర్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమత సైనిక్ దళ్ వందేళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలో జరిగిన వేడుకల్లో సౌత్ అధ్యక్షురాలు మేకల విజయలక్ష్మి చేసి ఆరోపణలు, తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పలు రాష్ట్రాలకు చెందిన అధ్యక్షులు, వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు ఇతర ముఖ్య బాధ్యులు ఏసు పోగు నాగేశ్వరరావు ను అధ్యక్ష పదవి నుంచి తొలగించేందుకు వారి సహకారం ఉందని తప్పుడు ప్రచారం చేయటం ఎప్పటికైనా మానుకోవాలని సూచించారు. సమత సైనిక్ దళ్ 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారాని ఆయన చేసిన సేవలు జాతీయ స్థాయి నేతలు మెచ్చుకున్నారని తెలిపారు. సభ కార్యక్రమాలకు డబ్బులు వసూలు చేశారని, అధ్యక్ష పదవి నుంచి తొలగించారని సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్న విజయలక్ష్మిపై జాతీయ నేతలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఏసు పోగు నాగేశ్వరరావు మాట్లాడుతూ... సమత సైనిక దళ్ బలోపేతానికి తను చేస్తున్న కృషిని జీర్ణించుకోలేక కొంతమంది తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని మేకల విజయలక్ష్మి చేస్తున్న ఆరోపణలలో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన వేడుకలు ఘనంగా నిర్వహించామని జాతీయస్థాయి నాయకులు మెచ్చుకున్నారని దీనిని చూసి జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయటం మంచిది కాదని సూచించారు. అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించాలనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల ప్రమేయం ఇతరుల సహకారంతో తన పదవిని తొలగించారని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా అటువంటి ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సైదులు, మహిళ అధ్యక్షురాలు వై సుజాత, రాష్ట్ర నాయకులు తోటపల్లి పిచ్చయ్య, ఉపాధ్యక్షురాలు సుమతి, మహిళ సెక్రెటరీ రాణి, జిల్లా ఆర్గనైజర్ తిరుపతమ్మ, అక్షయ్ కుమార్ మోక్షిత తదితరులు పాల్గొన్నారు.






## త్రివేణి స్కూల్ కి బ్రెయిన్ ఫీడ్ వారి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 10, ప్రభాత వార్త :*


ఇండియా స్థాయి లో మోస్ట్ ఇన్ స్పైయరింగ్ స్కూల్స్ విభాగం లో ఖమ్మం త్రివేణి స్కూల్ కి స్కూల్ ఆఫ్ ఎక్సల్లెన్స్ అవార్డు సాధించింది . హెచ్ ఐ సి సి లో జరిగిన ఈ కార్యక్రమం లో త్రివేణి స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కె స్వప్న ఈ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ లో జరిగిన అభినందన కార్యక్రమం లో త్రివేణి స్కూల్ అధినేత డా వీరేంద్ర చౌదరి డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు , సి ఆర్ ఓ మురళీ కృష్ణ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ లు అభినందనలు తెలియ చేసారు. ఈ సందర్భంగా డా వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థి జీవితం లో ప్రాథమిక అభ్యసన దశ చాలా ముఖ్యమైనదని ఈ దశలో భాషా నైపుణ్యాలు సృజనాత్మకత వ్యక్తిత్వ అభివృద్ధి మోలిక విలువలు మరియు సామాజిక అవగాహన తో కూడిన ఆడుతూ నేర్చుకో వటం అనే విధానం లో త్రివేణి విద్యార్థులకు తర్ఫీదు ఇస్తామని ఈ సంద ర్భం గా త్రివేణి స్కూల్ కి ఈ అవార్డు వచ్చినందుకు సంతోషం గా ఉందని ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బంది కి అభినందనలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఇండియన్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో హితేష్ కు 3వ ర్యాంక్

*ఖమ్మం డిసెంబర్ 10, ప్రభాత వార్త:*

ఈనెల 5వ తారీఖు నుండి ఎనిమిదో తారీకు వరకు త్రివేంద్రంలో జరిగిన యూ.టి. టీ జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తల్లాడ బాల భారతి విద్యాలయానికి చెందిన ప్రతిభావంతులైన యువ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు హితేష్ కోటగిరి భారత టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్ లో 3వ ర్యాంక్ సాధించాడు .హితేష్ అత్యుత్తమ ప్రదర్శనను ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా బాలసాని విజయ్ మాట్లాడుతూ.. హితేష్ కృషి, అంకితభావానికి తగిన ప్రతిఫలం దక్కడం చూసి పులకించిపోయామని, క్రీడా ప్రతిభకు కేంద్రంగా జిల్లా పేరు ప్రతిష్టలు ఎదుగుతున్నదనడానికి అతడి ఘనత నిదర్శనమన్నారు. జిల్లా యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ "హితేష్ విజయం జిల్లావ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తి దాయకం. మా క్రీడాకారులు మహిళలు వారి లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి మేము అవకాశాలు , సహకారం అంది ంచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. జిల్లా టేబుల్ టెన్నిస్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కోరపాటి ప్రదీప్ మాట్లాడుతూ అద్భుతమైన క్రీడాకారులను తయారు చేయడంలో పేరుపొందిన మూర్తి సార్ శిక్షణలో మంచి ర్యాంక్ సాధించడం ఆనందం ఉందని మరిన్ని ర్యాంకులు మన ఖమ్మం పట్టణానికి ఖమ్మం జిల్లాకి రావాలని కోరారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రధాన కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ.. హితేష్ సాధించిన ఘనత మాకు ఎంతో గర్వకారణమని, జిల్లాకే గర్వకారణంగా నిలిచిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ."హితేష్ అద్భుత విజయం సాధించినందుకు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు అనుమోలు శృతి, పరిటాల చలపతి , ఎస్ కే మజార్ , రామారావు , భవ్య చందు, జోజీ చాకో, కామేశ్వరి , రెడ్డి సాయి శివ జిల్లావ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు క్రీడా ప్రేమికులు, ఔత్సాహికులు కలిసి అభినందనలు తెలిపారు.






## హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం

**- మానవహక్కుల సంఘం**

**రాష్ట్ర నాయకులు మందడి సంజీవరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం నెలకొంటుందని స్వేచ్ఛకు ఊపిరి మానవహక్కు లేనని జాతీయ వినియోగదారుల, మానవహక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో నిర్వహించిన అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మానవహక్కుల పరిరక్షణ, హక్కుల అణిచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. తొలుత ఆయన కేక్ కట్‌చేసి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడెల్లి భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**- సీపీఎం మణుగూరు**

**మండల కార్యదర్శి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



ఈ నెల 20, 21 తేదీల్లో ఇల్లందులో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు కోరారు. ఆయన మంగళవారం మండలంలోని ముత్యాలమ్మనగర్, సంతోష్‌నగర్ గ్రామాలలో మహాసభల జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వపాలన ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని, ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ వ్యక్తిగత ప్రయోజనాలకు తప్ప ప్రజలకు చేసిందేమీలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొల్లం రాజు, తోట పద్మ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



మణుగూరు మండలం గుట్టమల్లారంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలన్నింటిలోకల్లా మణుగూరు శ్రీచైతన్యలో నలుగురు విద్యార్థులకు 10/10వచ్చినందుకు యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జయప్రకాశ్, కోఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ యుగంధర్, అకాడమిక్ డీన్ భాస్కర్‌రెడ్డి, బ్యాచ్ ఇన్‌చార్జి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పక్షాన నిరంతర పోరాటం

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



నిరుపేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన మంగళవారం ఆదర్శనగర్, మేదరబస్తీ, బాపూజీనగర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశాలలో పాల్గొని మాట్లాడారు. ప్రతిగ్రామంలో సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించకోవాలని పిలుపునిచ్చారు. మణుగూరు మున్సిపాలిటీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, మంచినీళ్లు రావడంలేదని, డ్రైనేజీలను శుభ్రంచేసే పరిస్థితిలేదని, వీధిలైట్లు వెలగడంలేదని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, రాజబాబు, సీతారాములు, ప్రసాదు, వెంకటేశ్వర్లు, మంగమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నిరసన ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్ సచివాలయం నందు కాంగ్రెస్‌తల్లి విగ్రహ ఏర్పాటుకు నిరసనగా మణుగూరు పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసనాందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూమాల వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, ప్రభుదాసు, ఏనిక ప్రసాద్, నాగుల్‌మీరా, జావిద్, బర్ల సురేష్, పొదుతూరి విక్రమ్, బోశెట్టి రవి, మునెకోటి ప్రమీల, మచ్చా సమ్మక్క, పాకాల రమాదేవి, ధరావత్ రమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10 :*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ యుగంధర్ మాట్లాడుతూ.. నేటి కాలంలో స్పేస్‌పై అనేక రీసెర్చ్‌లు నిర్వహిస్తున్నారని, విద్యార్థిదశ నుంచి పిల్లల్లో స్పేస్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ప్రాజెక్టు తయారుచేయించి పిల్లల్లో అవగాహన పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్‌రెడ్డి, బ్యాచ్ ఇన్‌చార్జి కొమరయ్య, నాసా ఇన్‌చార్జి సత్యనారాయణ, అభిరాం, ప్రేమ్, జ్యోతి, సంధ్య, స్నేహ పాల్గొన్నారు.

## ఏఎన్సీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**వైద్యురాలు దుర్గాభవాని.**

*పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 10*



ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని అన్నారు. పిహెచ్సి పరిధిలోగల పాతరెడ్డిపాలెం ఏఎన్సీ కేంద్రాన్ని పరిశీలించారు.గ్రామాలలో గర్భిణీలను ముందుగా గుర్తించి వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని వారికీ ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే క్రీడాపోటీల లక్ష్యం

**ఎంపిడివో రామకృష్ణ**

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 10*



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవరపు రామకృష్ణ అన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన సి ఎం కప్ 2024 గ్రామీన స్థాయి పోటీలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి.క్రీడ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో రామకృష్ణ,ఏడీఏ తాతారావు,ఎంఈఓ నాగయ్య,ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పిడి వీరన్న మాట్లాడుతూ డిసెంబర్ 16 నుండి 21వ తేదీలలో జిల్లాస్థాయిలో నిర్వహించనున్న పోటీలకు మండల స్థాయిలో ప్రతిభచాటినా క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారని, జిల్లాస్థాయిలో 20 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించి అక్కడ ప్రతిభ చాటినా క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారన్నారు.కార్యక్రమంలో సూపరిడెంట్ శ్రీనివాసరావు, మండలంలోని పీడీలు,పీఈటీ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

**ఎస్ఐ రాజ్ కుమార్**

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 10*



ప్రతి వాహనానికి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్ చేయించాలని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ వాహనాల తనిఖీ సమయంలో ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు తల్లితండ్రులు వాహనాలను ఇవ్వకూడదని, అత్యధిక వేగంతో వాహనాలు నడపరాదని,త్రిబుల్ రైడింగ్ చేయకూడదని ఆయన తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లాయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా సామాజిక కార్యక ర్తకర్నె రవి

*పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 10.*



మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామనికి చెందిన రైతులకు సంబందించిన భూమిని ప్రభుత్వ నవోదయ పాఠశాల నిర్మాణం పేరుతో బాధిత రైతులకు ఎటువంటి న్యాయం చేయకుండా 126.07 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం హెచ్చరిక బోర్డులు పెట్టిన విషయం పాఠకులకు తెలిసినదే.ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులుగా రైతులు చేస్తున్న పోరాటాన్ని చూసి చలించిన మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,లాయర్ కర్నె రవి మంగళవారం గోపాలరావుపేట గ్రామాన్ని సందర్శించి రైతుల బాధలు తెలుసుకొని అండగా ఉంటానని తెలిపారు. రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడతానని అయన హామీ ఇచ్చారు.

# రెవెన్యూ అధికారుల ఆదేశాలు భేఖాతర్..!

**-నిర్మాణాల పత్రాలు సమర్పించాలని రెవెన్యూ ఆదేశాలు-రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్న నిర్మాణాదారులు**

**-సంబందిత పత్రాలు లేనందునే కాలయాపన అంటున్న ఆర్ఐ-నేడు తహసిల్దార్‌కు నివేదించనున్న ఆర్ఐ**

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకం పరిధిలో అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న విషయమై రెవెన్యూ శాఖ విచారణ మొదలు పెట్టింది..అందులో బాగంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాయనే విషయంపై పలువురుని తమవద్ద ఉన్న ఆధారాలను చూపించాలంటూ తహసిల్దార్ కార్యాలయానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదేశాలు జారీ చేసి 15రోజులు కావస్తున్నా రేపు మాపు అంటూ సంబందిత నిర్మాణా దారులు కాలయాపన చేస్తుండటంతో పాటు దాటవేసే దోరణిని అవలంబిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై తహసిల్దార్‌కు నివేదించనున్నట్లు ఆర్ఐ పేర్కొనడం విషేశం. ఇదిలా ఉంటే అక్రమ నిర్మాణాలకు సంబందించి ధృవ పత్రాలను చూపించాలని కోరితే ఇతరులు ఫోన్‌లు చేసి ఎందుకు ఏమిటి అనే ప్రశ్నలను అడుగుతున్నారంటూ సిబ్బంది పేర్కొనడం చెప్పుకోదగ్గ విషయం. నేరుగా తహసిల్దార్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా తమకు పట్టనట్లుగా నిర్మాణాలు మాత్రం చకచక కొనసాగుతుండటం గమనార్హం.

**అక్రమార్కులకు అండదండలెవ్వరివో..**

ప్రభుత్వ భూములను కబ్జాచేసి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణాదారులకు కొంత మందికి రాజకీయ అండదండలు ఉంటే మరికొందరు డబ్బుతో దర్జాగా సమాధానం చెబుతున్నారనే ఆరపణలు లేకపోలేవు. పట్టణంలోని విలువైన భూములను కబ్జాచేసి అనుమతులు లేకున్నా బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారంటే వారి ధైర్యం ఎవ్వరో అర్థం చేసుకోవచ్చు. కొత్త భవనం నిర్మాణం ప్రారంభమైందంటేనే ఉన్నపలంగా ప్రత్యక్షమయ్యే మున్సిపల్ టీపీఎస్ విభాగం నేడు నిద్రావస్థలో ఉందా లేక తెలిసే షగప్..చుప్ అన్న చందంగా నిద్రావస్తలో ఉన్నట్లు నటిస్తుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉంటే అనుములు లేకున్నా యథేచ్ఛగా నిర్మాణాలు చపడుతున్న క్రమంలో అన్నీ తెలిసే గమ్మున ఉంటున్నారనే ఆరోపణలు లేకోలేవు. ఏది ఏమైనా బుధవారం ఆర్ఐ ఎమ్మార్వోకు ఇచ్చే రిపోర్టుతో అసలు విషయాలు తేటతెల్లం కానున్నాయి. తదుపరి ఎమ్మార్వో తీసుకునే చర్యలు ఎలా ఉండనున్నాయో వేచి చూడాల్సిందేనంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

# అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తల్లిని తొలగిస్తాం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు విరుద్దంగా కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చి ఆవిష్కరించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భారాసా వ్యవస్థాపక అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, హరిసింగ్ అన్నారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలో కాంగ్రెస్ తల్లి వద్దురా..తెలంగాణ తల్లి ముద్దురా అంటూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాకనే ప్రజలను పక్కదోవ పట్టించేందుకు అనేక రకాల కుయుక్తులను పన్నుతుందని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన చేసి ఆవిష్కరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విగ్రహం వద్దంటూ తమకు ఇష్టమొచ్చిట్లుగా రూపొందించి ఆవిష్కరించడాన్ని యావత్ తెలంగాణ వ్యతిరేకిస్తుందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ తల్లిని తొలగించి మరల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, జేకే శ్రీను, పరుచూరి వెంకటేశ్వర్‌రావు, ఎస్.రంగనాథ్, దేవిలాల్‌నాయక్, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేశ్, పట్టణ అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, కటకం పద్మావతి, లలితశారద తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల సేవలు భేష్

**-ప్రశంసాపత్రాన్ని అందజేసిన కలెక్టర్**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల సేవలు బాగున్నాయని రెండేళ్ల ప్రస్థానంలో వైద్యశాలలో అందించిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితీశ్ వి పాటిల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్యసేవలకు గాను ప్రశంసా పత్రాన్ని డీసీహెచ్‌వో రవిబాబు, ఇల్లెందు వైద్యులు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి వైద్య విధాన పరిషత్‌లోకి మారి వివిధ రకాల వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి అభినందనలు పొందడంలో వైద్యులు సఫలమయ్యారని తెలిపారు. 30పడకల వైద్యశాల నేడు 100పడకలకు అప్‌గ్రేడ్ అవ్వడం శుభపరిణామన్నారు. వైద్యశాలలో ప్రసూతితో పాటు ఇతర సేవల నివేదకను చూసిన కలెక్టర్ వైద్యులను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పద్దతిలో ప్రజలకు వైద్యసేవలను అందించాలని అన్నారు. వైద్యశాల అభివృద్ధికి ఇప్పటికే రూ.62లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించేందుకు సిద్దమన్నారు. ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి వైద్యసేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రవిబాబు, వైద్యశాల సూపరెంటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంవోలు రామ్‌నివాస్‌నాయక్, బన్సీ, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో రక్షణతో అప్రమత్తంగా పనిచేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఉద్యోగులు, అధికారులు పని ప్రదేశాలలో రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించేందుకు కృషి చేయాలని రక్షణ పక్షోత్సవాల కన్వీనర్ జీఎం ఎన్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ నెల 9 నుంచి 21వ వరకు జరుగుతున్న రక్షణ పక్షోత్సవాలలో బాగంగా జేకే ఉపరితలగనిలో రక్షణ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో, పనిలో, మదిలో రక్షణ సూత్రాలను తూచాతప్పకుండా పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. జేకే ఉపరితలగని ఇప్పటి వరకు 0 యాక్సిడెంట్ గనిగా గుర్తింపు సాధించిందని భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ఉద్యోగులకు రక్షణ పక్షోత్సవాల సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు. అనంతరం ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స నిర్వహించే పద్దతిని కళారూపంగా చూపించారు. ఈ



కార్యక్రమంలో ఏజెంట్ ఎ.కృష్ణమోహన్, ఏరియా సేఫ్టీ అధికారి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహరావు, మెడికల్ సూపరెండెంట్ శారదాదేవి, అధికారుల సంఘం శివప్రసాద్, మేనేజర్ పూర్ణచందర్‌రావు, ఏఐటీయూసీ ప్రతినిధి సంజీవచారి, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### జిఎంను సన్మానించిన బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని

టేకులపల్లి, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం గా బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్య, కోయగూడెం ప్రాజెక్ట్ అధికారి ఎం గోవిందరావు ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు షాలువతో సత్కరించారు. జిఎం కృష్ణయ్య మండలానికి చెందిన వాసి ఇల్లందు ఏరియా జిఎంగా రావడం సంతోషకరమన్నారు. కష్టపడి ఉన్న స్థాయికి ఎదిగిన జిఎం, పిఓ అందరికి ఆదర్శమని అన్నారు.

### ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు



టేకులపల్లి, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధి టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి చికిత్సను అందించారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం వల్ల ఉపయోగాలు, ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు ఫ్లూ దగ్గు సైనసైటిస్ బ్రాంకైటిస్ ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. వంటశాలను పరిశీలించి కూరగాయలను 15 నిమిషాలు ఉప్పునీటిలో నానబెట్టి పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే ఉపయోగించమని, పరిశుభ్రత నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే వడ్డించమని వంట వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్, వార్డెన్ నాగేశ్వరరావు, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఏఎన్ఎంలు రమా కుమారి, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.

### సెల్‌ఫోన్‌లకు దూరమై..క్రీడలకు దగ్గరవ్వాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

నేటి సమాజంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు బానిసలై క్రీడలకు దూరమవుతున్నారని సెల్‌ఫోన్‌లను దూరంగా పెట్టాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం సింగరేణి పాఠశాల క్రీడామైదనంలో పాఠశాలల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, క్రమశిక్షణను కలిగి ఉండాలంటే చదువుతోపాటుగా క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. పాఠశాల నుంచి ఇంటికి వెల్లగానే ప్రతి విద్యార్థి సెల్‌ఫోన్‌లు పట్టుకుని కాలయాపన చేస్తున్నారని ఫలితంగా చదువుల పట్ల ఆసక్తి చూపక, మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు యువత ఎంతో నైపుణ్యం ఉన్నవారని వారు వారి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ ఆటల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంఈవో స్వామి, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ఎస్సీకులాల అభివృద్ధిపై ఆంక్షలు ఎత్తివేయాలి

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఐక్య సంఘాల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈక్రమంలో జెఎసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతమేనని అన్నారు. ఇక నూతన రెవెన్యూ చట్టం తీసుకువచ్చి ఎస్సీ రైతులు పంట రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సీకులాలకు రాజకీయ రిజర్వేషన్‌లు అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంమలో బొమ్మెర శ్రీనివాస్, ఎనగంటి కృపాకర్, మనోహర్, హనుమంతరావు, రమాదేవి, రాంబాబు, దేవి పాల్గొన్నారు.

## రెవెన్యూ భూమిని పరిశీలించిన జిల్లా అటవీ అధికారి

జూలూరుపాడు, డిసెంబర్ 10:



జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్ పత్తి మార్కెట్ సమీపంలోని రెవెన్యూ భూమిని, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ రెవెన్యూ భూమి పాపకొల్లు గ్రామం నుంచి కేసుపల్లి వెళేఉనడుల రోడ్డుకు మారగా అటవీలో నుంచి వెళ్లే దారి ఐదు ఎకరాలకు గాను ఈ భూమిని అటవీశాఖకు ఇస్తున్నారు. తర్వాత సూరారం బీట్‌లో ప్లాంటేషన్, కనకగిరి సహజ అడవులను పరిశీలించారు. ఆయన వెంట కొత్తగూడెం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు, జూలూరుపాడు ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, ఎఫ్ఎస్‌వో హనుమంతు, ఎఫ్‌బీవో శ్రీలత, తిరుపతిరావు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యమని, గత



ప్రభుత్వంలో కట్టిన కట్టడాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసి మరల నిర్మిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని మాజీ యంపి అజ్మీరా సీతారామ్ నాయక్, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ ఇంచార్జ్ తాంద్ర వినోద్ రావులు ఆరోపించారు. మంగళవారం స్థానిక కళాసి బస్తీలోని రామ్ దేవ్ బాబా మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎవరి సొంత డబ్బులతో చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తమ పార్టీలో గెలిచినా, ఓడినా ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న కానీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ రాష్టానికి అందకుండా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ పంచాయతీ ఉందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వానికి కనీసం ప్రతిపాదనలు పంపిన దాఖలాలు లేవన్నారు. 5వ షెడ్యూల్ లో ఉన్న ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం ఎవరు పట్టించుకోవడం లేదని, ఎయిర్ పోర్టు కోసం ఎవరు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. అదేవిదంగా ఇల్లందు రైల్ కోసం తాను ఎంతగానో కృషి చేస్తున్నానని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. రాష్ట్రంలో హైడ్రా ఒక డ్రామా అని, ఫోన్ ట్యాపింగ్ లో ఎవరిపైనన్న కేసులు నమోదు అయ్యాయా అని ప్రశ్నించారు. గత కొన్ని ఏళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్ట్ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో తమ బీజేపీ ప్రభుత్వం ఉందని, అభివృద్ధి కోసం వారు ప్రత్తిపాదనలు పంపితే అవి మంజూరు అయ్యేందుకు తాము కృషి చేస్తామని స్పష్టం చేశారు. కేంద్రంలో మరల బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రస్తావన కొనసాగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. పేదలకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గంలోని ఆళ్లపల్లికరకగూడెం రోడ్డు కోసం కృషి చేస్తున్నామని, మరో వారం రోజుల్లో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి అభివృద్ధి పనుల మంజూరు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ బలగాని గోపికృష్ణ గౌడ్, నాయకులు సోమసుందర్, సేనాపతి మురళీ కృష్ణ, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీచేసిన ఎంపిడిఓ



అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో గల పోలింగ్ కేంద్రాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన ఎంపిడిఓ అక్కడ గల సౌకర్యాలు, ఇతర అంశాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎస్ ప్రసాదరావు, సంబంధిత పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం





అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నిన్న సచివాలయం వద్ద ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని కాంగ్రెస్ తల్లి విగ్రహమని అన్నారు. మొక్క బతుకమ్మ చీరలు మాయం నేడు తల్లి చేతిలో బతుకమ్మ మాయం ఇలా తెలంగాణను మాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. తల్లిని మార్చిన ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి మిగిలిపోతారని అనా న్నరు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆనవాళ్ళను చెరిపివేయాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు పేరుతో ఏదో చేస్తుందని చెరిపేస్తే చెరిగేది కాదు కెసిఆర్ సృష్టించిన చరిత్ర అని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందని మీకు చేతకాక పోతే దిగిపోయి కెసిఆర్‌కు అప్పజెప్పాలన్నారు. రానున్న రోజుల్లో మరలా ముఖ్యమంత్రి కెసిఆరేనని అధికారంలోకి వచ్చిన వెంటనే కెటిఆర్ చెప్పిన మాట ప్రకారం సకల మర్యాదలతో కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్‌కి పంపే విషయంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, వగ్గెల పూజ, దారా యుగంధర్, జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, వెంకన్నబాబు, ఫణీంద్ర, బజారయ్య, అబ్దుల్ జిన్నా, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట కాంప్లెక్స్‌లో కథాకేళి కార్యక్రమం

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కాంప్లెక్స్‌లో మంగళవారం విద్యార్థులతో కథాకేళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం పి హరిత మాట్లాడుతూ పిల్లలకు, పెద్దలకు కథలు అర్థాన్ని, సౌకర్యాన్ని, వినోదాన్ని అందిస్తాయన్నారు. పిల్లలకు కథ విన్నప్పుడు వారిలో కొత్త ఆలోచనలు పుడతాయని, కథ చెప్పడం ద్వారా విలువలు గురించి తెలుసుకోవమే కాకుండా వారిలో భాషా నైపుణ్యం పెరుగుతాయని అన్నారు. కాగా ఈ పోటీల్లో తెలుగు మాధ్యమంలో ప్రథమ బహుమతితేజా రామ్‌చరణ్, ద్వితియ పి మణికంఠ, తృతీయ వై హర్షిత సాధించగా ఆంగ్ల మాద్యమంలో ప్రథమ కార్తీక్, ద్వితియ లీలావతి, తృతీయ ఎన్ ఐశ్వర్య, ప్రోత్సాహక బహుమతిని అనూష గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా రమేష్, బాబూరావులు వ్యవహరించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మద్యాహ్నాభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



దమ్మపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

మద్యాహ్నాభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ హామీ మేరకు రూ.10వేల వేతనం పెంచాలని సిఐటియు జిల్లాఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ మద్యాహ్నాభోజన కార్మికులను క్రమబద్ధీకరించాలని, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన వారికి ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయలేదన్నారు. కార్మికులకు రావల్సిన బిల్లులు 5,6 నెలలు అవుతున్నా విడుదల చేయడం లేదన్నారు. ఈ సమస్యలపై ఈనెల 16,17 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే 48 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కుమారి, మంగ, సత్యవతి, సుగుణ, కృష్ణవేణి, ఆమని, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**రూ.24వేల విలువచేసే 800గ్రాముల గంజాయి స్వాధీనం**



దమ్మపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

మండలంలో గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీస్‌లు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎర్రగుంపుకు చెందిన తాటి సాయి కృష్ణ, బయట ఆనంద్, చిల్లగుంపుకు చెందిన కుంజా కిషోర్ అనే ముగ్గురు మండల పరిధిలోని పార్కెలగండి గ్రామ శివారులో గల మిషన్ భగీరధ వాటర్ ట్యాంక్ వద్ద గంజాయి సేవిస్తుండగా పోలీస్‌లు పట్టుకున్నారు. వీరు డొంకరాయి వెళ్ళి అక్కడ గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిసింది. కాగా వారి వద్ద రూ.24వేల విలువ చేసే 800ల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు అశ్వారావుపేట సిఐ కరుణాకర్ తెలిపారు. అదే విధంగా ఈ కేసులో ఇంకా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేయవలసి ఉందని, కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, కానిస్టేబుల్స్ లక్ష్మణ్, వీర పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 10:



అని శెట్టిపల్లి వద్ద ముర్రేడువాగులు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హాథిరం పట్టుకొని సెంట్రల్ పార్క్ తరలించారు. ఇటీవల ముర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రక్టర్ పై కేసు నమోదు చేసినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు

## బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి



వైరా, డిసెంబర్10,(ప్రభాతవార్త):

బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీలాదర్ కెవి.శ్రీనివాసరావుకి వినతిపనరతం అందజేశారు. ఈస దర్బంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఎలాంటి మినహాయింపు లేకుండా రైతులందరికి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు. రెండు లక్షల రూపాయలలోపు మాఫీ కాలేదు. కాని రెండు లక్షల రూపాయలపైన అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ విడతల వారిగా చేస్తామని ప్రకటించడం ద్వారా రెండు లక్షల రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తయిందని, ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖమంత్రి ప్రకటించడం సరికాదని అన్నారు. బ్యాంకులో అప్పు ఉండి చనిపోయిన రైతులకు రుణమాఫీ చేయడం లేదీ, పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా మండల అధ్యక్షులు మేడా శరబంది, కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం, హరి వెంకటేశ్వర్‌రావు, మాడపాటి మల్లికార్జున్, సంక్రాంతి నర్సయ్య, పురుషోత్తం, పారుపల్లి శ్రీనాధ్, బాబు, కామినేని రవి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మల్లెంపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## లక్ష్మి దేవమ్మకు నివాళులర్పించిన మట్టా

పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నున్నా రామకృష్ణ మాతృమూర్తి కీ.శే.లు నున్నా లక్ష్మి దేవమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని దేవమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త

బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ పర్యవేక్షణలో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామం పంచాయతీ మాజీ లీశిగిది జడల వసంతవెంకటేశ్వర్లు. మైనార్టీ జిల్లా నాయకులు శీరీ గౌస్ ఉద్దీన్ .పోలంపల్లి మాజీ ఉప సర్పంచ్ ముతి కోటేశ్వరరావు. తీళీళీ పార్టీ యువజన నాయకులు బానోత్ రాజేష్.జడల కల్యాణ్. ఖలీల్.బోలి అప్పారావు. ధరావత్ వికాస్. పొడుగు హరీష్.దుబే తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

### 100మంది వృద్దులు, వితంతువులకు దుస్తుల పంపిణీ

### మార్తా హోం నిర్వాహకులు శ్యామ్ సన్ సేవలను ప్రశంసించిన సీఐ బి.తిరుపతిరెడ్డి





కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో యెహోవా నిషి చారిట్రబుల్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.10 సంవత్సరాల క్రితం చారిట్రబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్ట్ ద్వారా 30మంది వృద్దులకు ఆశ్రయం కల్పించి ఎందరో అభాగ్యులకు ఫౌండర్ శ్యామ్ సన్ సేవ చేస్తున్నారు. తన కుమారుడు పాల్ డేవిడ్ పుట్టిన రోజును వృద్దుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 100మంది వృద్దులు, వితంతువులు, మతిస్థిమితం లేనివారికి నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.అనాధలు, అభాగ్యులు, వృద్దులు, వితంతువులు మార్తా హోం సేవలను వినియోగించుకోవాలని కోరారు.సీఐ బి.తిరుపతిరెడ్డిని శ్యామ్‌సన్ దంపతులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,సీవీకే హాస్పిటల్ డాక్టర్ విజయ్‌కుమార్, స్థానిక ఆర్ఎంపీ దారా సుందర్‌రావు తదితరులు పాల్గొని శ్యామ్ సన్ సేవలను అభినందించారు.శ్యామ్ సన్ మాట్లాడుతూ.... అనేక మందికి సేవ చేయటం చాలా సంతోషంగా ఉందని, ఏ ఆధారం లేని వృద్దులు మీకు కనిపిస్తే మార్తా హోంకు తెలియజేయాలని కోరారు. తొలుత శ్యామ్ సన్‌ను వేడుకలకు హాజరైన వారు శాలువాతో ఘనంగా సన్మానించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణ యూటీఎఫ్ లక్ష్యం



కారేపల్లి : డిసెంబర్ 9 ప్రభాతవార్త

పభుత్వ విద్య రంగ పరిరక్షణ లక్ష్యంగా టీఎస్ యూటీఎఫ్ పోరాటాలు చేస్తుందని టీఎస్‌యూటీఫ్ మండల అధ్యక్షయ ప్రధాన కార్యదర్శులు కేవీ.కృష్ణారావు, బానోత్ మంగీలాల్ లు అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం మాణిక్యారం ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు, ఖాళీ పోస్టులు భర్తీతో ప్రభుత్వ విద్యా రంగం బలపడుతుందన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల కోసం యూటీఎఫ్ నిర్మాణాత్మక పోరాటాలు చేసింది ఫలితం సాధించిందన్నారు. సీఆర్‌టీలను పర్మినెంట్, ఉపాధ్యాయుల బకాయి డీఏ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 14, 15 తేదిలలో ఖమ్మం జిల్లా టీఎస్‌యూటీఎఫ్ 6వ మహాసభలు సత్తుపల్లిలో జరగనున్నాయన్నారు. ఈసందర్భంగా మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో డీ.ఈర్య, ఏ.నాగేశ్వరరావు, కేఎల్ఎన్ చార్యులు, రమేష్, బీ.మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఆశా వర్కర్ల అరెస్టు

కారేపల్లి : డిసెంబర్ 9 ప్రభాతవార్త




ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి పోలీసులు సోమవారం నుండి ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. ఆశా వర్కర్లకు పోలీసు స్టేషన్ తరలించారు. పోలీసులు అదుపులో ఉన్న ఆశా వర్కర్లు ను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఉద్యోగ భధ్రత, కనీస వేతనంపై కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఏడాది గడిచినా ఆశా శ్రమనుగుర్తించటం లేదన్నారు. క్షేత్రస్థాయి వైద్య సేవలతో పాటు పల్లె దావాఖానాలలో సైతం ఆశా లను వినియోగించుకుంటున్న ప్రభుత్వం శ్రమ తగిన ప్రతిఫలం ఇవ్వకుండా వెట్టిచేయించుకుంటుందని విమర్శించారు. న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావటానికి శాంతియుతంగా అందోళనకు వెళ్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించటం అవివేకమన్నారు. నిర్బాంధాలతో పోరాటాలను ఆపలేరని ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, నాయకురాళ్లు భూక్యా సుజాత, మేదరి కుమారి. ఆదెర్ల దేవకరణ, అరుణ, లక్ష్మి, సంధ్య, పద్మ, మంగ, దేవి, లలిత, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10:

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందని, పలువురు వక్తలు స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన మాల మహానాడు సింహగర్జన విజయోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రకృతి ఆశ్రమంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన మాలలసింహ గర్జనకు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో కదిలివచ్చి, విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. దళితులని చీల్చాలనే దోపిడీదారుల కుట్రలో భాగంగానే వర్గీకరణ అంశం తెరమీదకు వచ్చిందన్నారు. హోమో జీనియస్ అంటరాని వారనే ఉద్దేశంతోనే ఆనాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్టికల్ 341



ప్రకరణంలో దానిని చేర్చారని గుర్తుచేశారు. వర్గీకరణ అమలు చేయడం అనేది రాష్ట్రాల పరిధిలో లేదన్నారు. పార్లమెంటు మాత్రమే సవరించగలదని తెలిపారు. కొచ్చర్ల కమలారని అధ్యక్షతన జరిగిన ఈ సభలో, సింహగర్జన సభ తరలింపుకు జిల్లా వ్యాప్తంగా విశేష కృషి చేసిన గోనే శ్రీకాంత్, తుంపురి శివ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథులుగా సబ్బారపు మధుసూదన రావు (చిన్ని), గోనే శ్రీకాంత్, తుంపురు శివ, గాయకులు మేదర వెంకట ముత్యం, జి ఎస్ రావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆ సంఘ నాయకులు టి రామ్మూర్తి, కాలే పుల్లయ్య, జెట్టి మోహన్, దారా చిరంజీవి,



వాసమల్ల సుందర్రావు, గద్దం మోహన్, వి.వంశీ, మంద భాస్కర్, బాలరాజ్, రమణమూర్తి, పి రమేష్, గణపతి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు వర్కర్స్కు వేతనాలను పెంచాలి




*సత్తుపల్లి డిసెంబర్ 10 ప్రభాత వార్త*

సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ కు వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లపై ప్రోగ్రెసివ్ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి సింగరేణి బ్రాంచ్లో కరపత్రాల ద్వారా మంగళవారం విస్తృత ప్రచారం చేయడం జరిగింది. జె వి ఆర్,కిష్టారం ఓసి పిఓ, జనరల్ మేనేజర్ కు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సంఘం రాష్ట్ర కోశాధికారి సీవై పుల్లయ్య, రాష్ట్ర నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని,రైల్వే కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు సీఎం, పిఎఫ్ వైద్యం తదితర చట్టచట్ట బద్ద హక్కు లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల బాటలో ఉందని ఐదు వేల రూపాయలు సోలార్ కార్మికులకు, డిపార్ట్మెంట్లో కూడా మిగిలిపోయిన కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని పుల్లయ్య శరత్ డిమాండ్ చేశారు. సింగరేణి ప్రభుత్వ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించకుండా సింగరేణి యాజమాన్యం శ్రమదోపిడి చేస్తున్నదనీ వారు విమర్శించారు. సింగరేణిలో వేలకోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని చెప్తున్నా సింగరేణి యాజమాన్యం ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టుకార్మికుల వేతనాలు పెంపుదలలో మాత్రం నిర్లక్ష్యన్ని ప్రదర్శిస్తున్నదని వారు విమర్శించారు. ఎన్నికల్లో కాంట్రాక్టు కార్మికుల ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి సంవత్సరం కావస్తున్న దాని గురించి పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో జీతాల పెంపుకై నిర్ణయం తీసుకొని సమాన పనికి సమాన వేతనం లేదా హెచ్చిసి వేతనం జీవో నెంబర్ 22 గెజిట్ ద్వారా ఒకటి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణిలో డ్యూటీ కి రాకపోతే ఆబ్సెంట్గా పరిగణించాలి కానీ, పెనాల్టీలు వేసి ముక్కు పిండి కాంట్రాక్టర్లు కార్మికుల జీతాల నుండి కోత విధించడం సరైనది కాదని, నో వర్కు నోపే విధానాన్ని అమలు చేయాలని, పెనాల్టీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కట్ల ప్రసాద్ గీగా సురేష్,వై కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు మంజూరు కు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను సత్తుపల్లిఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మంగళవారం వారి కార్యాలయాల్లో కలుసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం





నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద త్వరలో మంజూరు చేయనున్న దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గంలో నిరుపేదలైనటువంటి వారు ఎక్కువ మంది ఉన్నారని నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు ఎక్కువ కేటాయించాలని మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే డాక్టరు మట్ట రాగమయి దయానంద్ తీసుకెళ్లడం జరిగింది. నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో కొత్తగా రోడ్లు అవసరం ఉన్న దృష్ట్యా మంజూరు చేయాలని అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లడం జరిగింది. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా హైదరాబాదులోని లకిడికపూల్ సి డి ఎం ఎ మున్సిపల్ కమిషనర్ టి కే శ్రీదేవిని కలిసి సత్తుపల్లి మున్సిపల్ ఆఫీసులో అదనంగా 30 మంది శానిటేషన్ సిబ్బంది అవసరం ఉందని అలాగే పట్టణంలో పలు అభివృద్ధి మరియు సమస్యల గురించి కమిషనర్ తో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి దయానంద్ చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే



వెంట చల్లగుండ్ల నరసింహారావు మిస్టు కాలేజీ చలసాని సాంబశివరావు లు ఉన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

ఈ నెల 18, 19 తేదీలలో సత్తుపల్లిలో జరిగే సిపిఎం ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్రావు కోరారు. మంగళవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో కండే సత్యం అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 500 మంది ప్రతినిధులతో జరగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని, మహాసభల ప్రారంభం సూచకంగా వెయ్యి




మందితో ప్రదర్శన ఉంటుందన్నారు. సిపిఎం అగ్ర నాయకులు, సభ్యులు బివి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్రావు, ఎస్. వీరయ్య, ఇతర నాయకత్వం హాజరవుతారని తెలిపారు. రానున్న కాలంలో చేయవల్సిన పోరాటాలను రూపకల్పన చేయుటకు, ఖమ్మం జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలను ప్రవేశపెడుతూ మహాసభలు ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల నాయకలు నల్లమల్ల అరుణప్రతాప్, తడికమళ్ళ చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, చిమట విశ్వనాథం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, పోటు రాజారావు, రాజునేని మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాశన వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన పెనుబల్లి గ్రామంలో మంగళవారం జరిగిన పెనుబల్లి మాజీ ఎంపిటిసి, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్బాబు ముఖ్య అనుచరుడు బజ్జూరి గోపి కుమార్తె అన్నప్రాశన వేడుకలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తావు, బండి వెంకటేశ్వర్లు, బెజవాడ కోటి స్వామి, చింతా అనిల్ గౌడ్, పొట్లపల్లి నాగ ప్రసాద్, చీపు శ్రీనివాసరావు,



మల్లెల సతీష్, పానెం నాగేశ్వరరావు, జానీ తదితరులున్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# ఏసి రాజధాని బస్సుల్లో 10 రాయితీ

## ఈ నెల 31 వరకే డిఎం

*సత్తుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త*



సత్తుపల్లి నుండి హైదరాబాద్ రాజధాని ఏసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బేసిక్ ఫేర్ పై 10 రాయితీ కల్పిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జానార్ గారి ఆదేశానుసారం ఈనెల 31 వరకు ఈ ప్రత్యేక ఆఫర్ ఉంటుందని ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి ఎంజీబీఎస్ కు గతంలో 690 రూపాయలు చార్జి ఉండగా 10 శాతం రాయితీతో 630 రూపాయలగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి నుండి బిహెచ్ఇఎల్ కు గతంలో 730 రూపాయలు ఉండగా 10 రాయితీ వలన 670 రూపాయలుగా ఛార్జింగ్ ఉంటుందని వివరించారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ఏసీ రాజధాని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు 10 శాతం రాయితీని ఉపయోగించుకొని సుఖవంతమైన ప్రయాణం చేయవచ్చునని డి ఎం తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందని, కావున ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9959225990 ను సంప్రదించాలని రాజ్యలక్ష్మి వివరించారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

## 756 సర్వే నెంబరు జాయింట్ సర్వే నిర్వహించాలి



*వేంసూర్ డిసెంబర్ 10 ప్రభాతవార్త.*

పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం సహాయం అందించాలని ఎర్రగుంటపాడు రెవిన్యూ సర్వేనెంబర్ 756 ను ఫారెస్ట్ ఆక్రమించి ఉందని దాన్ని సర్వే చేసి పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.వేంసూరు మండలం వేంసూరు గ్రామం తో పాటు ఎర్రగుంటపాడు గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ కల్లూరు ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి ఆర్డిఓ రాజేందర్ గౌడ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఎర్రగుంటపాడు రెవెన్యూలో 756 సర్వే నెంబర్ను ఫారెస్ట్ ఆక్రమణలో ఉందని అట్టి భూమిని ఫారెస్ట్ రెవిన్యూ జాయింట్ సర్వే చేసి పేదలకు పంపిణీ చేయాలని అదేవిధంగా,అమ్మపాలెం గ్రామంలో పేదలు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములు రాజ్యసభ సభ్యుడు ఆక్రమించుకొని 99 సంవత్సరాలు కవులకు లీజుకు తీసుకొని పేదలను మోసం చేసి ఆక్రమించుకున్నారని అట్టి భూములను సర్వే చేసి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఇంకా వేంసూరు గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్నాయని వాటిని తీసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా యానాదులు అందరికీ ఎర్రగుంటపాడులో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేదలను ఆదుకోవాలని ఆర్డిఓ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్కె.రంజాన్ బి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎగసిరి.వెంకటేశ్వరరావు, తుమ్మల.అంజమ్మ,కూతాడి.వెంకటమ్మ, సరోజిని,రంగారావు,సీత,సుబ్బారావు,శ్రీను,సుజాత,సీతమ్మ,వెంకటేశ్వరరావు,దేవి,చెంచమ్మ,సత్యం, వందమందికి పైగా పేదలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి



**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక సర్వేను తప్పులు లేకుండా వేగవంతంగా చేయాలని ఖమ్మం ఆర్డివో జి.నర్సింహరావు వెల్లడించారు. ప్రతి రోజు 30 ఇళ్ళ లబ్ధిదారులను సర్వే చేయాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి, అమ్మగూడెం, రాజేశ్వరపురం గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల సర్వేను ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తమ పేర్లు రాలేదని కొందరు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోగా ప్రజా పాలన ధరఖాస్తుల ఆధారంగానే సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు నంబర్‌లను సరిచూసుకుంటూ సొంత స్థలం ఉందా, అద్దెకు ఉంటున్నారా, అని ఆరా తీయడమే కాక సొంత స్థలం ఉంటే డాక్యుమెంట్‌లను పరిశీలించి స్థలంతో పాటు ఫోటోతో వివరాలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం 2008 మంది లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకున్నారని, ప్రస్తుతం ఉన్న లాగిన్‌తో పాటు మరొక లాగిన్ అదనంగా కావాలని స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు కోరగా అందుకు ఆర్డివో జి.నర్సింహరావు వెంటనే స్పందించి అదనంగా మరొక లాగిన ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిరు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఆర్ఐలు రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, వివిద గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణతల్లికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నేత ఉన్నం



**నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
తెలంగాణతల్లి రూపురేఖలను రాష్ట్ర కాం గ్రేస్ ప్రభుత్వం మార్చడం అపచారమంటూ నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. ఈ మేరకు మంగళవారం నేలకొండపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణతల్లి చిత్రపటంకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పాలాభిషేకం చేసారు. తెలంగాణతల్లి పట్ల రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ వారు నినాధాలు చేసారు. తెలంగాణతల్లి రూపురేఖలను మార్పు చేయడం అన్యాయమని, ఈ చర్యలను బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు ఎండి వాజిద్, మరికంటి రేణుబాబు, గొలుసు రవి, చెరువు నర్సింహరావు, అనగాని నర్సింహరావు, శీలం వెంకటలక్ష్మి, పగిడికత్తుల రాంబాబు, శాయిని సత్యనారాయణ, రేపాల సూరయ్య, దేవరశెట్టి లక్ష్మణరావు, మాదాసు ఆదాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



**నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ కిసాన్ సంఘం ఖమ్మం జోన్ ప్రధాన కార్యదర్శి వందనపు రామారావు తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం నేలకొండపల్లి లోని శ్రీసత్యసాయిబాబా మందిరం నందు భారతీయ కిసాన్ సంఘ్ (బికేఎస్) మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన మండల కమిటి అధ్యక్షుడుగా

కొమ్రరాజు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ఉపాధ్యక్షులుగా వెలగపూడి రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా చవళం శ్రీను, దండా కిరణ్, కోశాధికారిగా చావా ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వందనపు రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించినా అది క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదని ఆయన విమర్శించారు. దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గత తుపాన్ సమయంలో పంట నషపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన చెప్పారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సంభందిత అధికారులు

పరిష్కరించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేయని వేయింగ్ మిషన్‌ను వెంటనే రిపేర్ చేయించి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన ఆయన చెప్పారు. అలాగే, విద్యుత్ సమస్యలను కూడా విద్యుత్‌శాఖ అధికారులు పరిష్కరించాని ఆయన చెప్పారు. ఈ మేరకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి.నాగేశ్వరిని, మండల విద్యుత్ ఏఇ కే.రామారావును, మండల వ్యవసాయశాఖ అధికారి రాధను వారు కల్సి సమస్యలను పరిష్కరించాని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి రమేష్, నారాయణరావు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

**కూసుమంచి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలను కూసు మంచి మండలంలో అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాత పాఠశాల ప్రాంగణంలో తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈవో రాయల వీరస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నీరజ, రాహుల్, రఫీ, చంటి, క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

**కూసుమంచి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**
సీపీఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి తోటకూరి రాజు పిలుపునిచ్చారు. వ ఈనెల 12న ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం గ్రామంలో నిర్వహించతలపెట్టిన డివిజన్ మహాసభలను ప్రతిఒక్క పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, బుగ్గవీటి సరళ పాల్గొంటున్నారని తెలిపారు. డివిజన్ మహాసభకు ప్రతినిధులుగా ఎంపికైన వారు తప్పకుండా ఎర్రచొక్కా, మహిళలు ఎర్రచీరలు ధరించి గురువారం ఉదయం 9గంటలకు సమయపాలన పాటించి ఏదులాపురం చేరుకోవాలని కోరారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రోగులకు అసౌకర్యం కలగకుండా వైద్య సేవలను అందించాలి



**నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
ప్రభుత్వ హస్పిటల్‌కు వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతిబాయి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. హస్పిటల్ లోని ఓపి రిజష్టర్‌ను ఆమె తనిఖీ చేసారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఆమె హస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ ఆవరణ నందు వైద్యాధికారి డాక్టర్ ఎన్.నాగమణి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంను ఆమె పరిశీలించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలు అందరూ పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. ఏమైనా చిన్న చిన్న రుగ్మతులు ఉంటే వైద్యాధికారిచ్చే మందులను తీసుకోవాలని ఆమె చెప్పారు. ఏమైనా క్యాన్సర్ అనుమానిత కేసులు ఉంటే జిల్లా హస్పిటల్‌కు రిఫర్ చేయాలని ఆమె చెప్పారు. అనంతరం, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.కళావతిబాయిని హస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బ ంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, హెచ్‌ఇవో బి.వీరన్న, సూపర్‌వైజర్స్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## విజయానికి తొలిమెట్టు ధైర్యమే.. హైదరాబాద్ ఎయిర్‌ఫోర్ట్ జనరల్‌మేనేజర్ వెంకన్ననాయక్



**కూసుమంచి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**
విద్యార్థుల విజయానికి ధైర్యమే తొలిమెట్టు అని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పట్టు విడవకుండా ప్రయత్నిస్తేనే విజయం సొంతమవుతుందని శంషాబాద్ విమానాశ్రయం జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్ననాయక్ అన్నారు. మంగళవారం కూసుమంచి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గార్ల మండలంలో అత్యంత పేద కుటుంబంలో జన్మించి, ధైర్యంతో జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నానని విద్యార్థులకు వివరించారు. మీరుకూడా ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. విమానయాన శాఖలో ఉండే ఉద్యోగాలు, అవకాశాలను విద్యార్థులకు వివరించారు. తానకు వచ్చే జీతంలో 30శాతం ప్రభుత్వ పాఠశాలలలో చదివే పిల్లలకోసమే ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రెండుగంటలపాటు ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రేరణ నింపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ విక్రమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగేశ్వరరావు, స్వపూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ పేరుతో... లక్షలు స్వాహా!

## కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్ !

**ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు...**

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

అభం శుభం తెలియని అమాయక పేదలను వెట్టి చాకిరి చేయించుకుని వారి పేరుతో వచ్చిన డబ్బులు ప్రావిడెంట్ ( పిఎఫ్) పేరుతో కడుతున్నానని మాయ మాటలు చెప్పి శానిటేషన్ కార్మికులు పొట్టగొట్టి లక్షలాది రూపాయలు నిధులు కాంట్రాక్టర్ స్వాహా చేశారని కార్మికు లు ఆరోపిస్తున్నారు. పిఎఫ్ పేరుతో ఈఎస్ఐ పేరుతో డబ్బులు కట్ అవుతున్నాయని చెబుతున్నారు తప్ప ఖాతాలో జమ కావటం లేదని కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈతంతు గత రెండేళ్ల నుంచి కొనసాగుతుందని అడిగేవాడు ఎవడో లేక పోయేసరికి మమ్మల్ని వెట్టి సాకిరి చేయించుకొని ఇచ్చే నెలవారీ అతి కొద్ది జీతం సకాలంలో ఇవ్వకుండా ఐదు నెలలు గా చెల్లించడం లేదని వచ్చినప్పుడు ఇచ్చే కొద్ది జీవితంలో ప్రావిడెంట్ ఫండ్ పేరుతో ఈఎస్ఐల పేరుతో ఒక్కొక్కరి దగ్గర రూ 5,100 లు కట్ చేస్తున్నారని కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఈ విధంగా నెలవారి కాంట్రాక్టర్ పిఎఫ్ ఈఎస్ఐ ల్ పేరుతో రెండేళ్ల నుండి లక్షలాది రూపాయలు మా పొట్టలు కొట్టి స్వాహా చేశాడని శానిటేషన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పిఎఫ్ పేరుతో రూ 72 లక్షల వసూలు :**

ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ పేరుతో కార్మికులను ప్రైవేట్( టెండర్ ద్వారా) కాంట్రాక్టర్ నియమించుకుంటాడు. మూడేళ్ల పాటు ఈ టెండర్ దారుడు పరిధిలో నెలవారి తాత్కాలిక వేతనంతో నియమించుకుంటాడు. ప్రభుత్వ జీవో 31 ప్రకారం ప్రతి కార్మికుడికి రూ15,600 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉండగానెలకి ఇక్కడ రూ10,500 రూపాయలు చొప్పున మాత్రమే చెల్లిస్తున్నాడు. మిగతా రూ 5,100 లు పీఎఫ్ ఈఎస్ఐ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేస్తున్నాడు. ఈ లెక్కన కార్మికుల దగ్గర వసూలు చేసేది ఆ లెక్కల ప్రకారం ఎంత అన్నది ఈ విధంగాఉంది. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 23 మంది పెనుబల్లి ఆస్పత్రిలో 24 మంది కల్లూరు ఆసుపత్రిలో 14 మంది చొప్పున మొత్తం 61 మంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ నెలకి ఒక్కొక్కరి దగ్గర ప్రావిడెంట్ ఫండ్ పేరుతో రూ 3,090లు ఈఎస్ఐ ఫినాయిల్ సబ్బులు సరుకులు పేరుతో రూ 2,010 రూపాయలు చొప్పున ఈ విధంగా నెలకు ఒక్కొక్కరి దగ్గర రూ 5,010 రూపాయలు చొప్పున కట్ చేస్తున్నారు. అంటే పై మూడు హాస్పిటల్లోని 61 మంది కార్మికుల దగ్గర నెలకి రూ 3,11,100 లుచొప్పున వసూలు చేస్తున్నాడు అన్నమాట ఈ లెక్కన ఏడాదికి రూ 36 లక్షల 22 వేల రెండు వందల రూపాయలు అంటే ఈరెండేళ్ల కాలానికి 72 లక్షల నలభై నాలుగు వేల 400 రూపాయలు ఈ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేస్తున్నానని చెబుతున్నాడే తప్ప అట్టి ఖాతా నెంబర్లు అడిగితే కాంట్రాక్టర్ నిరాకరించడంతో దీంతో మాకు అనుమానాలు వచ్చి డబ్బులు జమవుతున్నాయా లేదా అని కార్మికుల్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ బెదిరింపుల చూస్తుంటే మాకు అనుమానాలు కలుగుతున్నాయని మా పొట్టలు కొట్టి కాంట్రాక్టర్ పొట్ట నింపుకున్నాడని కార్మికులు లబోదిబోమంటున్నారు. ఇచ్చేది తక్కువ వేతనం కూడా సకాలంలో ఇవ్వకుండా ఎదురు తిరిగా అడిగిన వారిని బెదిరిస్తూ మాతో వెట్టి చాకిరి చేయించుకుంటూన్నాడని తాము అర్థాకలితో అలమటిస్తూ న్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమాయకులైన తమను ఎట్టి చాకిరీ చేయించుకొని ప్రావిడెంట్ ఫండ్ పేరుతో వసూలు చేసిన లక్షలాది రూపాయలు డబ్బులు తిరిగి ఇవ్వాలని అలాగే ఐదు నెలల బకాయి జీతాలు చెల్లించాలని రోడ్డెక్కి ఆందోళన చేయటానికి సమాయత్తంమవుతున్నట్లు కార్మికులు ప్రభాతవార్తకు చెప్పారు.



ఆందోళన సిద్ధమవుతున్న శానిటేషన్ కార్మికులు

## 12న ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉమ్మడి జిల్లా పరిధిలో ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొని వినతులు సమర్పించాలి**

**ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ ఈనెల 12న (గురువారం) ఖమ్మం జిల్లాకు విచ్చేసి షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 12న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విచారణ కమీషన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)లోని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై వారి వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువతకు తేనెటీగల పెంపకం ద్వారా జీవనోపాధి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**





ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన యువతకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి పొంది జీవనోపాధి కల్పించుకోవడానికి తేనెటీగల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటిసి లో ఆదివాసి గిరిజనులకు ఏర్పాటుచేసిన తేనెటీగల పెంపకం శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు తేనెటీగల పెంపకం వై టి సి, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచితంగా తేనెటీగల పెంపకం గురించి మెలకువలు అందించి తేనెను సేకరించిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో ఈ శిక్షణ ద్వారా తెలుసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. తేనెటీగల పెంపకం శిక్షణ తీసుకున్న యువకులు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని తమ కుటుంబాలను పోషించుకోవాలని, ఆదివాసి గిరిజనులు సేకరించే తేనేకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, తప్పకుండా శిక్షణ అవగాహన చేసుకొని గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువకులు మీ గ్రామంలోని వేరే యువకులకు తెలియజేసి వారు కూడా తేనెటీగల పెంపకంపై మక్కువ కలిగేలా చేసి ఉపాధికి బాసటగా నిలవాలని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియంలో సందర్శించి ముక్కోటి నాటికి ట్రైబల్ మ్యూజియం పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశించినందున లైటింగ్ తో పాటు గుడిసెలు మరియు బోటింగ్ ప్రదేశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పూర్తిస్థాయిలో ఎల్ఈడీ లైట్లు అవసరం ఉన్నచోట ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఏజెన్సీ దారులకు సూచించారు. మ్యూజియంకు వచ్చే టూరిస్టులకు చూసిన ప్రతి వస్తువు ఆకర్షించేలా కనిపించాలని ఆ విధంగా మ్యూజియం అభివృద్ధికి జరుగుతున్న పనులు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, తేనెటీగల పెంపకం కో.ఆర్డినేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీలను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రారంభించారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్‌పిఓ సుధీర్‌బాబు, భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, పీడీలు, పి,ఈ,టిలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీ.వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతోనే అధికోత్పత్తి సాధ్యం

**- మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో జీఎం(ఎక్స్‌ప్లోజీవ్) డి.బైద్య**

**- అకట్టుకున్న "తస్మాత్ జాగ్రత్త" సందేశాత్మక నాటకం**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్10ః**

పని ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని, రక్షణతోనే అధికోత్పత్తి సాధ్యమని రక్షణ తనిఖీ బృదం కన్వీనర్ జీఎం(ఎక్స్‌ప్లోజీవ్) డి.బైద్య అన్నారు. ఆయన సోమవారం 55వ రక్షణ పక్షోత్స వాల్లో భాగంగా మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీని సందర్శించి రక్షణ చర్యలపై తననిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని, పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు పాటించాలని అన్నారు. మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం టీ.లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి రక్షణ కీలకమని, ఖచ్చితంగా రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. సమిష్టి కృషితో పీకేఓసీని లాభాల బాటలో నడిపిస్తూ ఇతర ఏరియాలకు స్పూర్తిదాయకంగా నిలవడం అభినందనీయం అన్నారు. తొలుత ఏరియా మాజీ సింగరేణి ఉద్యోగి ఎస్డీ నాసర్ పాషా రచన, దర్శకత్వంలో సింగరేణి కళాకారులు రాజ్‌కుమార్, పవన్‌కుమార్, ఆదినారాయణ ప్రధాన పాత్రలలో బృందం ప్రదర్శించిన "తస్మాత్ జాగ్రత్త" సందేశాత్మక నాటకం అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా పవన్, శ్రీనివాస్, డెవిడ్ రాజ్, ప్రవీణ్ ఆర్కెస్ట్రా బృందం ఆలపించిన రక్షత సందేశాత్మక స్వాగత గీతం ఎంతో అలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, దయాకర్, డాక్టర్ సురేష్, ప్రసాద్, మురళీకృష్ణ, శ్యాంప్రసాద్, యుగేందర్, ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, ప్రాజెక్టు ఆఫీసర్ వీరభద్రుడు, సురేష్‌కుమార్, రమణారెడ్డి, లింగబాబు, కళ్యాణ్‌రామ్, నర్సింహారావు, ఒంకారిబాపు, శ్రీనివాస్, రాందాస్, సుదర్శన్‌రెడ్డి, భార్గవ్, కార్తీక్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణరాంజు. కళాకారులు పృధ్వి, ఆదినారాయణ, నరసయ్య, హరిలాల్, సందీప్, ముఖేష్, కనకలక్ష్మీ, మంగీలాల్ పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో చరిత్రను మార్చలేరు

## బతుకమ్మ, కిరీటం, లేని విగ్రహం తెలంగాణ తల్లి కాదు, కాంగ్రెస్ తల్లి

## మాజీ జడ్పీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి



చంద్రుగొండ ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాలు, కళాకారులు, మేధావులు, సంపన్న వర్గాలు, మెచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని కాంగ్రెస్ పార్టీ సొంత స్వలాభం కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని. తెలంగాణ తల్లి విగ్రహం మార్చినంత మాత్రాన చరిత్రను మార్చలేరని జిల్లా మాజీ జడ్పీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ పిలుపు మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు మంగళవారం చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు జంపుల రాంబాబు ఆదిమల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం, పూల మాలలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, మండల నాయకులు పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం పూలమాలలు వేసి అపచారానికి క్షమించమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కొనగండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది మేధావులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజలు, తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారని. బలిదానాలను చూసి మనోవేదనకు గురైన కేసీఆర్ బలిదానాలతో తెలంగాణ రాదని శాంతియుత మార్గంలో తెలంగాణ సాధించుకుందామని. అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రము కూడా ఒక తల్లి ఉండాలనే ఉద్దేశంతో మేధావులను, కళాకారులను, అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు మేరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి తెలంగాణ తల్లి స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్కరు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆనాటి స్ఫూర్తి ద్వారానే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ చరిత్రను తుడిపేయాలనే ఉద్దేశంతో తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు తీసుకొచ్చి తెలంగాణ తల్లిని అవమానపరిచారని. దీనిని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, నాయకులు మేడా మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు మద్దిరాల చిన్నపిచ్చయ్య, ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చాపలమడుగు రామరాజు, రైతు సమితి నాయకులు నరుకుళ్ళ వాసు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, ఉద్యమకారులు లింగయ్య, జాఫర్, సైదయ్య, జాకీర్, రాము, రమేష్, శ్రావణ్, జి రమేష్, అబ్బాస్ అలీ, ముస్తాఫా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విమానాశ్రయం ఆలస్యం

**- కేంద్రానికి పంపిన ప్రతిపాదనల్లో లోపించిన శాస్త్రీయత...**

**- కొత్తగూడెం పర్యటనలో బీజేపీ నేతలు తాండ్ర వినోద్ రావు, సీతారాం నాయక్**



కొత్తగూడెం, డిసెంబర్ 10:

ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన విమానాశ్రయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమనీ.. విమానాశ్రయం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపిన ప్రతిపాదనల్లో లోపించిన శాస్త్రీయత వల్లే జాప్యం జరిగిందని బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ స్పష్టం చేశారు. కొత్తగూడెం బిజెపి జిల్లా కార్యాలయంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద రావు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్ల ప్రజల చిరకాల స్వప్న మైన విమానాశ్రయ నిర్మాణం గత అనేక సంవత్సరాలుగా ప్రతిపాదన దశలో నిలిచి పోవటం అందరిని నిరాశ గురి చేసినదన్నారు. ఈ మధ్యకాలంలో విమానాశ్రయ నిర్మాణం స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసినదే అని అందులో భాగంగా ప్రభుత్వం వారు రామవరం కేంద్రంగా నూతన ప్రతిపాదనలు చేస్తున్నట్టుగా పత్రిక ముఖంగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. సాంకేతిక కారణాల వలన ఆమోదం లభించనట్లయితే మరొకసారి ఈ ప్రాంత ప్రజలు నిరాశకు గురి కాబడుతారు. అంతేకాకుండా విలువైన సమయం కూడా వృధా అవుతుందని, ఇంతకుముందు కూడా బంగారు చలక సమీపంలో బంగారు చలక ప్రాంతంలో ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక కారణాలతో ఆమోదం పొందక పోవడం యిప్పటికీ 8 సంవత్సరాల సమయం వృధా అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా లేవని రాష్ట్ర ప్రభుత్వం కావాలనే అనవసరపు ప్రతిపాదనలు పంపుతూ రిజెక్ట్ కావడంతో కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే అవుతుందని అన్నారు. పై అనుభవాలు పరిగణలోకి తీసుకొని విమానాశ్రయం ఏర్పాటుకు ఏకైక స్థల ప్రతిపాదనలు కాకుండా మరికొన్ని అనువైన స్థలాలను గుర్తించి కేంద్ర విమానాయాన సంస్థకు ప్రతి పాదనలు సిఫార్సు చేసిన యెడల ఒకవైపు సమయ వృధాకాదని, సత్వర అనుమతులు పొందుటకు అనువుగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువ ఉండబడి జాతీయ రహదారులకు సమీప స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రత్యామ్నా యంగా ప్రతిపాదించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, జీవీకే మనోహర్, కుంజ ధర్మారావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్ర బాబు, పోనేసెట్టి వెంకటేశ్వర్లు, సోమసుందర్, కొదమ సింహం పాండు రంగా చార్యులు, సొప్పరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.టీ.సీలో పర్యటించిన రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు



రుద్రంపూర్, డిసెంబర్ 10:

కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు పర్యటించడం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొని మాట్లాడు తూ... ఎం.వి.టి.సి నందు ఉద్యోగులకు ప్రత్యేక వెకేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, ఉద్యోగస్తులు వారి పరిస్థలాలను పనిచేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ రక్షణతో ఎలా పనిచేయాలో వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంవిటీసీ మేనేజర్ కు రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు అడిగిన విషయాలను సంబం.త అధికారులతో వివరించి 55వ రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులతో సింగరేణి ఏరియాలో మన కొత్తగూడెం ఏరియా మొదటి బహుమతి పొందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, రక్షణ వారోత్సవ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, కమిటీ సభ్యులు జి.సంబంధం, ఇందా విజయ్ సింగ్, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, అధికారులు కలవల చంద్రశేఖర్, ఇతర అధికారులు, శిక్షణ పొందుతున్న ఉద్యోగులు, అప్రెంటిస్ అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖలకు సంబంధించిన పనులు అప్పగించవద్దు

కారేపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త

మా గ్రామ పంచాయతీలకు సంబంధించిన పనులు నిర్వహించటానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఇతర శాఖలకు సంబంధించిన పనులు మాకు అప్పగించవద్దని కోరుతూ సోమవారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎం పి ఓ ఎం రవీంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ కు అందజేసిన వినతి పత్రంలోసింగరేణి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు గత కాలం నుండి మమ్ములను అన్ని శాఖలకు సంభందించిన పనులను మాకు అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దానితో పాటుగా గ్రామా పంచాయతీలలో ఎక్కువ సమయం గడిపినప్పటికీ ఏదో కొంత లోపం కనపడుతూనే ఉంటుందని పర్యవేక్షణకు విచ్చేసిన అధికారులతో ఎంతో కొంత మాటలు పడవలసి వస్తుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మండలములో వారాంతపు సమావేశాలకు అప్పుడప్పుడు జిల్లా స్థాయిలో సమావేశాలకు లకు హాజరు కావలసి ఉంటుందన్నారు. గత నెలలో సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ సెలవు రోజులలో పని చేయటం జరిగిందన్నారు. తదుపరి అట్టి సర్వే ఆన్లైన్ చేపించుటకు కూడా ప్రభుత్వ సెలవు లలో తెలిపారు. ఈనెల 7వ తారీఖు అనగా శనివారం నుండి ఇందిరమ్మ ఇండ్లు యాప్ చేయమని అదేరోజు సాయంత్రం 3.30 నిమిషములకు శిక్షణ ఇచ్చి వెంటనే పంచాయతీలకు వెళ్లి యాప్ చేయమని ఆదివారం కూడా చేయమని తమరు ఆదేశాలు ఇచ్చారన్నారు. రాబోయే రోజుల్లో పంచాయతీ కార్యదర్శులం అయిన మమ్ములను మన శాఖకు సంభందించిన పనులన్నింటిని చేయుటకు మాకు ఎటువంటి అభ్యంతంలేదనివేరే శాఖలకు సంభందించిన పనులు మాతో చేపించకుండా ఉండాలని ఎంపీ ఓను కోరారు ప్రభుత్వ సెలవు రోజులలో పనులు కల్పించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరేష్ పంచాయతీ కార్యదర్శులు హరినాయక్, రమేష్, అనిల్, అశోక్, విజయ్, నరసింహారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం



రుద్రంపూర్, డిసెంబర్ 10:

చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో సీఎం కప్ పోటీల్లో భాగంగా చుంచుపల్లి మండల్ స్థాయి టోర్నమెంట్ (18 గ్రామపంచాయతీలు కీడలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు , ఎంపీడీవో అశోక్ కుమార్, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో కే సత్యనారాయణ , మండల విద్యాధికారి బాలాజీ, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి విచ్చేశారు. అనంతరం 18 గ్రామపంచాయతీలు నుంచి విచ్చేసిన క్రీడాకారులన అతిథులందరూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ సెక్రటరీస్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మోరె భాస్కర్ అకాల మరణం బాధాకరం



రుద్రంపూర్, డిసెంబర్ 10:

కొత్తగూడెంలో తెలంగాణ ఉద్యమానికి వన్నెతెచ్చిన ఉద్యమకారుడు, మలి దశ ఉద్యమ కారుడు,మోరే భాస్కర్ అకాల మరణం ఎంతో బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కొత్తగూడెం లో తెలంగాణ ఉద్యమానికి క్రియాశీల పాత్ర పోషించిన వ్యక్తి మోరే భాస్కర్ అని ఖమ్మం బిజెపి పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ గారు తెలియజేశారు. ఈరోజు మోరే భాస్కర రావు ంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ యొక్క కార్యక్రమంలో సొప్పరి క్రాంతి, నాళ్ళ సోమ సుందర్, బలగాని గోపి కృష్ణ, మల్లేష్, బత్తిని రాజశేఖర్, చింటూ, భుఖ్య రాజేష్, భూక్యా వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10:



అసలైన తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాలాభిషేకం చేశారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఉర్దుగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల కమిటీల నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సన్నాహక జిల్లా సదస్సుని జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 10:

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సన్నాహక జిల్లా సదస్సుని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని,పర్మినెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 20 తర్వాత ఎప్పుడైనా జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె సన్నాహక జిల్లా సదస్సుని జయప్రదం చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ కార్మికుల యూనియన్స్ జిల్లా జేఏసీ నాయకులు ఎ.జె.రమేష్(సిఐటియూ), యూసఫ్ (ఏఐటియూసీ), గోపాల్ రావు (టీయూసీఐ), ప్రసాద్ (ఇఫ్టూ)లు తెలిపారు. యూసఫ్ అధ్యక్షతనజరిగినసమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అడుగుజాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్న దని అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని,పైగా విపరీతమైన పని భారాన్ని పెంచిందని అన్నారు.కార్మికుల పాలిట మరణ శాసనంగా ఉన్న మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేయగా,రద్దు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదన్నారు. అనివార్యంగా ఈ నెల 20 లోపు ప్రభుత్వం జె.ఏ.సి నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్య పరిష్కారం చేయని యెడల ఈ రోజైనా ఈ నెల తర్వాత నిరవధిక సమ్మె లోకి వెళ్తామని హెచ్చరించారు. సమ్మె సన్నాహక సమావేశాన్ని ఈ నెల 14 వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేశామని,కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ అలయ్ బలాయ్ స్కార్ఫ్ ఆవిష్కరణ

కొత్తగూడెం, డిసెంబర్ 10:

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బీఎస్‌జీ)సింగరేణి విభాగంలో పనిచేసి పదవీ విరమణ చేసిన వారందరితో కలిసి ఈ నెల 15వ తేదీన కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని సింగరేణి చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బీఎస్‌జీ సింగరేణి హెడ్ క్వార్టర్ లో జరగనున్న అలయ్ బలాయ్ స్కార్ఫ్ ను మంగళవారం ఆవిష్కరించారు. చిల్డ్రన్స్ పార్కు లో సింగరేణి రిటైర్డ్ జీఎంలు, బీఎస్‌జీ మాజీ సింగరేణి జిల్లా కమిషనర్లు ఆనంద రావు, బసవయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ స్కార్ఫ్ ఆవిష్కరణ చేశారు. సింగరేణి రిటైర్డ్ అధికారి వచ్చరామక్రిష్ణారావు నేతృత్వంలో ఈ అలయ్ బలాయ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల గత 20ఏళ్ల నుంచి రిటైర్డ్ అయిన వాళ్లు అందరూ చాలా ఏళ్ల తర్వాత కలుసు కునే ఒక గొప్ప అవకాశం లభిస్తుందనీ, తద్వారా పరస్పర యోగ క్షేమాలు తెలుసుకుని ఆరోగ్యం ఉత్తేజ భరితం కావడానికి దోహద పడుతుందని ముఖ్య అతిథులు అభిప్రాయం వ్యక్తం చేశారు.గత కాలపు జ్ఞాపకాలు గుర్తు చేసుకొని, ఆనందంగా గడపటానికి ఈ అలయ్ భలయ్ వేదిక దోహద పడనుందన్నారు. రిటైర్డ్ సింగరేణి డైరెక్టర్లు,జీయంలతో పాటు అనేక మంది సింగరేణి అధికారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ లో వివిధ హోదాల్లో పని చేసిన ప్రముఖులు ఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు వస్తున్నారని నిర్వాహక సారధి వచ్చ రామకృ ష్ణారావు చెప్పారు. రాజారావు,భీమయ్య, గాజుల శ్రీనివాస్, మహ్మద్ ఖాసీం,హేమావతి, లక్ష్మీనారాయణ,రాజేశ్వరరావు, బీఎస్‌జీ లైఫ్ మెంబర్ లోగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నిధులు దుర్వినియోగం!

**విజిలెన్స్ శాఖతో విచారణ జరిపించండి....**

**ఏఎంసీ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ డిమాండ్!**

సత్తుపల్లి డిసెంబర్ 10 (ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగమైనవి అని విజిలెన్స్ శాఖతో జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి డిమాండ్ చేశారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ లోని పనులు జరక్కుండానే కౌన్సిల్ తీర్మానాలు లేకుండా పెద్ద ఎత్తున నిధులు డ్రా చేసుకొని సొమ్ములు కాజేశారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులలో వార్డుకి పది బల్లలు చొప్పున చేస్తామని కౌన్సిల్ తీర్మానంలో చెప్పి ఈ బల్లలు



పేరుతో తొమ్మిది లక్షల 50 వేల రూపాయలు ముందుగానే డ్రా చేశా రాణి ఒక్కొక్క బల్లకు 2300 రూపాయలు ఇచ్చి బిల్లులు మాత్రం ఒక్కొక్క బల్ల రూ6300 రూపాయలు చొప్పున నిధులు డ్రా దాచేసుకున్నారని దోమ ఆనంద బాబు సుజలా రాణి ఆరోపించారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 100 అడుగుల జండా పేరుతో పాతిక లక్షలు జే వి ఆర్ పార్కు అభివృద్ధి పేరుతో రెండు కోట్ల రూపాయలు మున్సిపాలిటీ పరిధిలో హరితహారం పేరుతో మొక్కల కోసం 40 లక్షలు ఖర్చు చేశారని నేడు ఒక్క మొక్క కూడా లేదని వారు ఆరోపించారు. రోడ్డు స్వీపింగయంత్రం 40 లక్షలతో కొనుగోలు చేశారని దీని కంపెనీ పేరే లేదని వారు ఆరోపించారు. మున్సిపాలిటీలో రిపేర్లు పేర్లుతో రూ50,000 ఖర్చు చేశారే తప్ప కొత్త మోటర్లు కొంటే రూ10000 నుండి రూ 15000 లు అయ్యే ఖర్చును అదనంగా పెట్టి సొమ్ములు కాజేశారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీలో తీర్మానాలు లేకుండా ఇష్టానుసారం పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయని వీటన్నిటినీ బట్టబయలు కావాలంటే విజిలెన్స్ శాఖ తో సమగ్ర విచారణ జరిపితే దోషులు ఎవరన్నది తెలుస్తుందని దోమ ఆనంద్ బాబు తోట సుజలా రాణి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు కమల్ పాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# సమాజంలో మానవుల స్వేచ్ఛ మనుగడకు హక్కులే పునాది

**- కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 10:

సమాజంలో మానవుల స్వేచ్ఛ మనుగడకు హక్కులే పునాది అని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా వ్యక్తిగత భద్రతతో జీవించే హక్కును కలిగి ఉన్నాడని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదంతో స్వేచ్ఛగా బ్రతకాలనే ఉద్దేశంతో మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే ప్రజాజీవనం ప్రమాదంలో పడుతుందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని స్వతంత్రంగా, ప్రశాంతంగా జీవించాలని అన్నారు. ప్రతి ఒక్కరు హక్కులకు భంగం కలిగించకుండా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపైన కనీస పరిజ్ఞానం కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్, న్యాయవాదులు రామారావు, మదన్ మోహన్, బి.మంగీలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 10:

జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశంమంగళవారం మధ్యాహ్నం కొత్తగూడెం లైబ్రరీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బి. రామారావు, న్యాయమూర్తులు ఏ. సుచరిత, కె. సాయిశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ... జాతీయ లోక్ అదాలత్ అనేది కేసులను త్వరగా, స్వచ్ఛంద రాజీ ప్రక్రియ ద్వారా పరిష్కరించుకునే అనువైన వేదిక అని తెలిపారు. న్యాయార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని, కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సత్వర సహకారం అందించాలన్నారు. ఆయన రాజీ ద్వారా పరిష్కారం పొందే కేసుల సంఖ్య



పెరుగుతుందని, ఇది న్యాయవ్యవస్థపై ఒత్తిడి తగ్గిస్తుందని వివరించారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని మాట్లాడుతూ... "బెంచ్ , బార్ న్యాయవ్యవస్థకు రెండు చక్రాల వంటివి. న్యాయవాదుల సహకారమే కేసుల రాజీ పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుంది. న్యాయవాదులు తమ చురుకైన పాత్ర పోషించి, తమ క్లయింట్లకు జాతీయ లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయం అందేలా చేయాలి" అని అన్నారు.సమావేశంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు దీదిపాల రవికుమార్ సాదిక్ పాషా, నల్లమల్ల ప్రతిభ మరియు ఇతర సంబంధిత అధికారులు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై ప్రణాళికలు చర్చించారు. కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు కలిసి సమన్వయంతో పనిచేయడం వల్ల అనేక క్లిష్టమైన కేసులు సులభంగా ముగిసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.జాతీయ లోక్ అదాలత్ ముఖ్య లక్ష్యం అనవసరమైన కేసులను రాజీ ప్రాతిపదికన పరిష్కరించడం, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడం, మరియు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడం.ఈ కార్యక్రమం ద్వారా వివిధ రకాల పాత కేసులు పరిష్కారానికి రావడంతో పాటు న్యాయవ్యవస్థలో ప్రజల విశ్వాసం మరింతగా పెరుగుతుందని న్యాయమూర్తులు, న్యాయవాదులు పేర్కొన్నారు

## ఈనెల 14న మెగా హెల్త్ క్యాంప్

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 10:

కొత్తగూడెం బార్ అసోసియేషన్, ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం మెగా హెల్త్ క్యాంప్ న్యాయవాదుల లైబ్రరీ హాల్లో నిర్వహిస్తున్నట్లు బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు సంబంధించిన బ్రోచర్ మంగళవారం, న్యాయమూర్తులు న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది, లా ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, వారి కుటుంబ సభ్యులు ఈ హెల్త్ కంపెనీ ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు, న్యాయమూర్తుల చేతుల మీదుగా వారు హెల్త్ క్యాంప్ బ్రోచర్ రిలీజ్ చేశారు, ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి పి వసంత్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా ఉన్న మనిషి మానసికంగా దృఢంగా ఉంటాడని, అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు, ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి. రామారావు,



సుచరిత, సాయిశ్రీ, కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, సాదిక్ పాషా, దూదిపాల రవికుమార్, నల్లమల్ల ప్రతిభ, హాస్పిటల్ యాజమాన్యం నుండి డాక్టర్ జి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజల చిరకాల స్వప్నం విమానాశ్రయం

- ప్రతిపాదన దశలోనే నిలిచిపోవడం బాధాకరం
- విమానశ్రయం ఏర్పాటుకు సరైన ప్రతిపాధనలు పంపాలి
- విలేఖరుల సమావేశంలో బీజేపీ నేతలు తాండ్ర వినోదరావు, అజ్మీరా సీతారాంనాయక్

కొత్తగూడెం, డిసెంబర్ 10:



ఉమ్మడి ఖమ్మం జిల్ల ప్రజల చిరకాల స్వప్న మైన విమానాశ్రయ నిర్మాణం గత అనేక సంవత్సరాలుగా ప్రతిపాదన దశలో నిలిచి పోవటం అందరిని నిరాశ గురి చేసినదని, ఈ మధ్యకాలంలో విమానాశ్రయ నిర్మాణం స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసినదే అని అందులో భాగంగా ప్రభుత్వం వారు రామవరం కేంద్రంగా నూతన ప్రతిపాదనలు చేస్తున్నట్టుగా పత్రిక ముఖంగా తెలుసుకోవడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నేతలు తాండ్ర వినోదరావు, అజ్మీరా సీతారాంనాయక్‌లు అన్నారు. బీజేపీ జిల్లా అద్యక్షుడు రంగాకిరణ్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సాంకేతిక కారణాల వలన ఆమోదం లభించకపోతే మరొకసారి ఈ ప్రాంత ప్రజలు నిరాశకు గురి కాబడుతారని, అంతేకాకుండా విలువైన సమయం కూడా వృధా అవుతుందని, ఇంతకుముందు కూడా బంగారు చలక సమీపంలో, బంగారు జాల ప్రాంతంలో ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక కారణాలతో ఆమోదం పొందక పోవడం యిప్పటికీ 8 సంవత్సరాల సమయం వృధా కాబడినదని, రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా లేవని రాష్ట్ర ప్రభుత్వం కావాలనే అనవసరపు ప్రతిపాదనలు పంపుతూ రిజెక్ట్ కావడంతో కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే అవుతుందని అన్నారు. పై అనుభవాలు పరిగణలోకి తీసుకొని విమానాశ్రయం ఏర్పాటుకు ఏకైక స్థల ప్రతిపాదనలు కాకుండా మరికొన్ని అనువైన స్థలాలను గుర్తించి కేంద్ర విమానాయాన సంస్థకు ప్రతి పాదనలు సిఫార్సు చేసిన యెడల ఒకవైపు సమయ వృధాకాదని, మరియు సత్వర అనుమతులు పొందుటకు అనువుగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువ ఉండబడి జాతీయ రహదారులకు సమీప స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, జీవీకే మనోహర్, కుంజ ధర్మారావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్ర బాబు, పోనేసెట్టి వెంకటేశ్వర్లు, సోమసుందర్, కొదమ సింహం పాండు రంగా చార్యులు, సొప్పరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

- విమానశ్రయం ఏర్పాటుకు సరైన ప్రతిపాధనలు పంపాలి...

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనువైన స్థలం, సరైన ప్రతి పాదనలు పంపాలని మహబూబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద రావు , జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమానాశ్రయం ఏర్పాటుకు సరైన ప్రత్తిపాదనలు పంపేలా చూడాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల స్వప్న మైన విమానాశ్రయ నిర్మాణం గత అనేక సంవత్సరాలుగా ప్రతిపాదన దశలో నిలిచి పోవటం అందరిని నిరాశ గురి చేసిందన్నారు. ఈ మధ్యకాలంలో విమానాశ్రయ నిర్మాణం స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసినదేనని, అందులో భాగంగా ప్రభుత్వం వారు రామవరం ఏరియాలోని గరిమెల్లపాడు కేంద్రంగా నూతన ప్రతిపాదనలు చేస్తున్నట్టుగా పత్రిక ముఖంగా తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనువైన స్థలము ఏర్పాటు చేస్తే కేంద్రం నుండి సత్వర అనుమతులు తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువ ఉండి జాతీయ రహదారులకు సమీప స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించాలని వారు తెలిపారు.

## ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 10:

అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు నిర్వహించిన కార్యక్రమాల ముగింపు సభ ఐడిఓసి కార్యాలయం డిఆర్డిఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ విద్యా చందన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్వహించుకోవాలని,బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ పోటీలలో గెలుపొందిన వారికి సన్మానం మరియు మేమంటోలు బహుకరించారు.

## సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్ షాప్‌లో రక్షణ పక్షోత్సవాలు

కొత్తగూడెం, డిసెంబర్ 10:



సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్ లలో 55 వ రక్షణ పక్షోత్సవాలు ఈ నెల 9 నుంచి 21వ తేదీ వరకు కంపెనీ వ్యాప్తంగా నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్ షాప్ నందు 55వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రక్షణ పక్షోత్సవాలు సంధర్భముగా విచ్చేసిన కన్వీనర్ జీఎం(ఈ ఎం) పి.జే.ఫిజరల్డ్, తనిఖీ బృందానికి జీఎం(ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, డిజిఎం(ఈ ఎం) కే.వి.రత్న ప్రకాష్‌లు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ముందుగా అందరూ కన్వీనర్ జీఎం(ఈ ఎం) పి.జే.ఫిజరల్డ్ రక్షణ పతాకాన్ని ఆవిష్కరించి సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగులందరించే అందరిచే రక్షణ ప్రతిజ్ఞను చేపించారు. అదే విధముగా భారత దేశం గర్వించే సివిల్ ఇంజినీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి అందరూ పూలమాలలు వేసి, సెంట్రల్ వర్క్ షాప్ ఆవరణలో మొక్కలను నాటారు. కన్వీనర్ జీఎం(ఈ ఎం) పి.జే.ఫిజరల్డ్, ఇతర తనిఖీ సభ్యులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ వ్యాప్తముగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని అదే విధముగా ఈ ఏడాది రక్షణ పక్షోత్సవాలు నిర్వహించుకుతున్నామని తెలిపారు. ఈ రక్షణ చర్యలలో ప్రతీ ఒక్క ఉద్యోగి పాల్గొనాలని, పాల్గొనటమే కాకుండా పని ప్రదేశాలలో అదే విధముగా ప్రతిరోజూ మన జీవితం లో కూడా రక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించే లా చూడాలని, ప్రతి ఉద్యోగి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై అవగాహన కలిగి ఉండాలని తద్వారా సింగరేణి సంస్థను ప్రమాదరహిత సింగరేణిగా మార్చగలమని తెలిపారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం సెంట్రల్ వర్క్ షాప్ లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, 132 కేవి సబ్ స్టేషన్ మరియు కాలనీలలోని ఎలెక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో జీఎం(ఈ ఎం) వర్క్ షాప్ ఎనర్జి మేనేజ్మెంట్ పి.జే.ఫిజరల్డ్, జీఎం(ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఏజీఎం(మెయిన్ వర్క్ షాప్) రాజీవ్ కుమార్, డిజిఎం(ఈ ఎం) కే.వి.రత్న ప్రకాష్, తనిఖీ బృందం ఎస్ఈ(ఈ ఎం) ఎస్టిపిపి పి.అప్పా రావు, డివై.ఎస్ఈ(ఈ ఎం) ఎస్టిపిపి ఎం.రాకేశ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్ కుమార్, ఫోర్మెన్ ఆర్ఆర్‌టి జి.నాగ సాయి సందీప్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ (మెకానికల్) జి.కోదండ రామ్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ ( ఎలెక్ట్రికల్) కే.మదన్ గోపాల్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) పిట్ సెక్రెటరీ పి.శ్యాముకుమార్, ప్రాతినిధ్య సంఘం( ఐఎన్‌టియూసి) పిట్ సెక్రెటరీ కే.పరమేష్, ఎస్ఈ(ఈ ఎం) జి.భాస్కర్ రెడ్డి, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

కొత్తగూడెం, డిసెంబర్ 10:

సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్‌లో మంగళవారము కార్పొరేట్ పరిధిలోని అధికారులతో ఈ నెల 23వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి శ్రీనివాసరావు చర్చించారు. ఈ సంధర్భముగా డిసెంబర్ 23న కార్పొరేట్ పరిధి లోని డిపార్ట్మెంట్స్ వారు సింగరేణి దినోత్సవ వేడుకల సంధర్భముగా ప్రకాశం స్టేడియం నందు ఏర్పాటు చేయబోయే స్టాల్స్, ఇతర ఏర్పాట్ల గురించి డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కే .శ్రీనివాస రావుతో పాటు, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఎక్స్ప్లోరేషన్) ఎం.చంద్ర మోళి, డిజిఎం(ఎన్విరాన్మెంట్) బి.శ్రీనివాసు, డిజిఎం(పర్సనల్( ఐఆర్ వింగ్) కే.అజయ్ కుమార్, డిజిఎం(సోలార్) ఎస్.వి.మురళీధర్ రాజు, డిజిఎం(ఈ ఎం) సేఫ్టీ వి.సోమయాజులు, ఎస్ఈ (ఈ ఎం) ట్రాన్స్పోర్ట్ ఆర్.వి.రామశేషయ్య, డివై.సిఎంఓ కే.నాగరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, మేనేజర్(ఐటి) మాలకొండయ్య, డివై.ఎఫ్ఎం సిహెచ్.రమేష్, మేనేజర్(ఫారెస్ట్రి) ఆర్‌బి.డేవిడ్ అభిలాష్, సూపర్ బజార్ పిఎం సిహెచ్.అశోక్ కుమార్, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, డివై.ఎస్ఈ(ఈ ఎం) ఏ.నరేష్ బాబు) సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కదులుతున్న అధికార యంత్రాంగం

పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏరుగట్లలో ధాన్యం కొనుగోళ్ళకు అధికార యంత్రాంగం ఎట్టకేలకు బుధవారం కాటాలు వేయడం మొదలుపెట్టనుంది. గత 40 రోజులుగా ఎదురుచూస్తున్న గ్రామంలోని రైతాంగానికి మంగళవారం సండ్ర వెంకట వీరయ్యతో పాటు ఆర్డిఓను కలిసిన రైతులకు కల్లూరు ఆర్డిఓ రాజేందర్‌గౌడ్ నేటి నుండి కాటాలు వేస్తామని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్య పట్ల స్పందించిన సండ్రకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సండ్ర వెంట పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మండల నాయకులు ఏరుగట్ల రైతాంగం పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను కూల్చివేసిన ఆర్టీసీ అధికారులు

కొత్తగూడెం, డిసెంబర్ 10:



ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ స్థలాన్ని ఇటీవల ఒక కబ్జాదారుడు ఆక్రమించి నిర్మాణం చేసి షెడ్డును ఏర్పాటు చేసుకోగా ఆర్టీసీ స్థలాన్ని ఆక్రమించడంతో పాటు నిర్మాణం చేయడంపై కొంతమంది ప్రముఖులు, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కలిసి పోలీసు బందోబస్తు మద్య అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించుకునేందుకు డిపో మేనేజర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పోలీసులకు ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ స్టేషన్లు : డీపీఓ





కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 10:

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమోళి తెలిపారు. మంగళవారం ఐడీఓసీలో గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ప్రచురణ, ఎన్నికల నియమావళి పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆయన జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీపీఓ చంద్రమోళి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు జిల్లాలో చేపట్టబోతున్న ఏర్పాట్లను ఆయన వివిధ పార్టీల నాయకులకు వివరించారు. గ్రామాల పరిధిలో ఉన్నటువంటి ఓటర్ల జాబితాల ఆధారంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా షెడ్యూల్ ప్రకారం ప్రకటించనున్నట్లు చెప్పారు. మండల స్థాయిలో సంబంధిత ఎంపీడీవోల ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ నెల 12న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రకటించిన పోలింగ్ స్టేషన్లలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వరకు తెలియజేయాలన్నారు. ఎంపీడీవోల ద్వారా పోలింగ్ కేంద్రాల తుది జాబితా ఈనెల 17న ప్రచురిస్తామని తెలిపారు. జిల్లాలోని 479 గ్రామపంచాయతీలు, 4232 వార్డుల్లో ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలకు అందుబాటులో పోలింగ్ స్టేషన్లను ఉంచుతామని అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించి కోరారు. ఈ సమావేశానికి సిపిఐ నుంచి సలిగంటి శ్రీనివాస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి గౌని నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నుంచి సంకుబాపన అనుదీప్, సిపిఎం నుంచి అన్నవరపు సత్యనారాయణ, బీఎస్పీ నుంచి జి.మల్లికార్జున రావు, బిజెపి నుంచి నోముల రమేష్,కాంగ్రెస్ నుండి లక్ష్మణ్ అగర్వాల్ హాజరైనారు.